


Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 194 | ఆదివారం 04 జనవరి 2026 | పేజీలు : 10 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi









## పాలనలో తెలుగుకు ప్రాధాన్యత

- తెలుగులోనే జిల్లా కోర్టుల్లో కార్యకలాపాలు
- తెలుగు ఉపాధ్యాయులను గౌరవించాలి
- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనరసింహ

అమరావతి - సూర్య వాస్తవం

అధికారిక వ్యవహారాల్లో తెలుగు భాషకు ప్రాధాన్యతని వ్వాలని, జిల్లా కోర్టుల్లో తీర్పులు, ప్రొసీడింగ్స్ తెలుగులో ఇవ్వడం వల్ల ధర్మం ప్రతి గడపకు అందించినట్లవుతుందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ తెలిపారు. ఆంధ్రసారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన గుంటూరులో శనివారం మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీనరసిం హ మాట్లాడుతూ.. కోర్టుల్లో జరిగే వాద ప్రతివాదనలు మాతృభాషలో జరిగితే రెండు వర్గాలకు ఏ అడ్వకేట్ ఏమి వాదనలు వినిపిస్తున్నారో అందరికీ అర్థమవుతుందన్నారు. మాతృభాషపై మమకారం పెరిగేలా, సంస్కృతి సంప్రదాయా లకు అద్దం పట్టడంలో భాష ఎంతో కీలకమన్నారు. భాష కేవలం భావ వ్యక్తీకరణకు మాత్రమే కాదని,

- మిగతా 2లో..

మెక్సికోలో

## భారీ భూకంపం..

- ఇద్దరి మృతి.. కూలిన పలు భవనాలు, 50 ఇళ్లకు పగుళ్లు
- భవనాల్లో నుంచి వీధుల్లోకి పరుగులు పెట్టిన జనం
- అర్ధాంతరంగా మీడియా సమావేశం ఆపేసిన ప్రెసిడెంట్



మెక్సికో- సూర్య వాస్తవం

మెక్సికోలో శుక్రవారం అర్ధరాత్రి భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.5 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. భూకంపం ధాటికి భారీ భవనాలు ఊగిపోవడంతో జనం తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఉన్నఫళంగా

- మిగతా 2లో..

మార్గదర్శక సామాజిక సంస్కర్త

## సావిత్రాబాయి పూలే

- నివాళి అర్పించిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

నేడు సావిత్రిబాయి పూలే జయంతి. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఆమెకు నివాళు లర్పించారు. సేవ, విద్య ద్వారా సమాజ పరివర్తనకు తన జీవితాన్ని అంకితం చేసిన మార్గదర్శక సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని మోడీ ప్రశంసించారు. ఈ మేరకు ఆయన సామాజిక

- మిగతా 2లో..

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇది ఘనమైన ఆరంభం

- సీఎం చంద్రబాబు నాయుడు
- పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీకి అగ్రస్థానం
- బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికలో వెల్లడైన గణాంకాలు
- దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి



అమరావతి - సూర్య వాస్తవం

పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల కాలానికి (ఏప్రిల్-డిసెంబర్ 2025) దేశవ్యాప్తంగా వచ్చిన మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో ఏపీ ఏకంగా 25.3 శాతం వాటాను దక్కించుకుంది. ఈ విషయాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా తన తాజా ఆర్థిక నివేదికలో వెల్లడించింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ డేటా ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఈ మేరకు ఫోర్బ్స్ బిజినెస్ మేగజైన్ ఓ కథనం వెలువరించింది.

దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం

- మిగతా 2లో..



## తెలంగాణ నేల నాకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చింది

- పోరాట పటిమ, చైతన్యం, తెగింపు తెలంగాణ నుంచే వచ్చాయన్న పవన్ కల్యాణ్
- రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్న పవన్
- పోటీ చేయడం అలవాటు చేసుకోవాలని జనసైనికులకు సూచన

అమరావతి- సూర్య వాస్తవం

తెలంగాణ నేల తనకు పోరాడే ధైర్యాన్ని ప్రసాదిం చిందని, ఈ ప్రాంత ప్రజల స్ఫూర్తే తనను ముందుకు నడిపిస్తోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కొండగట్టు అంజన్నను దర్శించుకున్న అనంతరం జగిత్యాల జిల్లాలో నిర్వహించిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తన రాజకీయ జీవితంలో పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నుంచే వచ్చాయని ఆయన అన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, పోటీ చేయ డం మాత్రం అలవాటు చేసుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. ఓటమికి భయపడకుండా

- మిగతా 2లో..



ఎస్‌విఎస్ కెమికల్

## ఇండస్ట్రీలో అగ్ని ప్రమాదం

- భయంతో కార్మికులు పరుగులు

యలమంచిలి - సూర్య వాస్తవం

అచ్యుతాపురం ఎస్ఇజడ్ పరిధి రాంబిల్లి మండలం లాలం కోడూరు వద్ద ఉన్న ఎస్‌విఎస్ ఫార్మా కంపెనీలో శనివారం సాయంత్రం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో కార్మికులు పరుగులు తీశారు. స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

రాంబిల్లి తహశీల్దారు శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ప్రకారం%ా% ఎపి ఎస్ఇజడ్‌లోని రాంబిల్లి మండలం లాలం కోడూరు వద్ద ఉన్న ఎస్‌విఎస్ కెమికల్ ఇండిస్ట్రీస్ వద్ద శనివారం సాయంత్రం 4.25 గంటలకు

- మిగతా 2లో..

## కేసీఆరే దోషి

- ప్రాజెక్టులకు మరణశాసనం రాసింది ఆయనే
- వాటిని ఏపీకి తనఖాపెట్టిన ఘనుడాయన
- ప్రాణమున్నంత వరకు రాష్ట్ర ప్రయోజనాల కోసమే పని చేస్తా
- మా చిత్తశుద్ధిని శంకిస్తే తోలుతీస్తామన్న వారి నాలుకలు కోస్తా
- బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌లో బలమైన వాదనలు వినిపిస్తాం
- 'నీళ్లు-నిజాలు'పై అసెంబ్లీలో నిప్పులు చెరిగిన సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రయివేటు యూనివర్సిటీల బిల్లు ప్రతిపాదన
- ఉభయసభలు సోమవారానికి వాయిదా



హైదరాబాద్- సూర్య వాస్తవం

తెలంగాణలోని పలు ప్రాజెక్టులకు మరణ శాసనం రాసిందే మాజీ సీఎం కేసీఆర్ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ప్రాజెక్టును ఏపీకి తనఖా పెట్టిన ఘనుడాయనంటూ ఎద్దేవా చేశారు. చచ్చినా తెలంగాణ కోసమే.. బతికినా తెలంగాణ కోసమే..ప్రాణమున్నంత వరకు తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసమే పని చేస్తాం' అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలకు

- మిగతా 2లో..



## డ్రగ్స్ మహమ్మారిపై యుద్ధం

- కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు
- ఇచ్ఛాపురంలో ముగిసిన అభ్యుదయం సైకిల్ యాత్ర

2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

### సావిత్రిభాయి పూలే స్ఫూర్తితో పాలన

- మంత్రి సవిత

2లో

### ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి లూయిస్ బ్రెయిలీ

3లో

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## మెక్సికోలో భారీ భూకంపం..

(మొదటి పేజీ తరువాయి)

ఇంట్లో నుంచి బయటపడి వీధుల్లోకి చేరారు. మెక్సికో సిటీ, శాన్ మార్కోస్ లతో పాటు ప్రముఖ పర్యాటక ప్రాంతం అకపుల్కో నగరంలో భూకంప తీవ్రత ఎక్కువగా ఉంది. పలుచోట్ల నివాస సముదాయాలు కూలిపోయాయి. ఇప్పటి వరకు ఇద్దరు మరణించారని, మరో 12 మందికి గాయాలయ్యాయని అధికారులు పేర్కొన్నారు. మొత్తం 50కి పైగా భారీ భవనాలకు పగుళ్లు ఏర్పడ్డాయని చెప్పారు.

స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 7:30 గంటలకు భూకంపం మెక్సికో సిటీని వణికించింది. మెక్సికో ప్రెసిడెంట్ క్లాడియా షెయిన్ బామ్ మీడియా సమావేశంలో మాట్లాడుతుండగా భూకంపం సంభవించింది. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ప్రెసిడెంట్ ను వెంటనే బయటకు తరలించారు. శాన్ మార్కోస్ నగరానికి 14 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు మెక్సికో నేషనల్ సిస్మోలాజికల్ సర్వీస్ అధికారులు పేర్కొన్నారు. భూకంపం నేపథ్యంలో స్థానిక ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేసింది. లౌడ్ స్పీకర్లలో ప్రకటనలు చేస్తూ ఇళ్లల్లోని వారిని వీధుల్లోకి చేరుకోవాలని హెచ్చరించింది. మరోవైపు, మొబైల్ ఫోన్లకు భూకంపం అలర్ట్ సందేశాలను పంపి అప్రమత్తం చేసింది. రెస్క్యూ ఆపరేషన్ చేపట్టామని, ప్రాణనష్టం తగ్గించేందుకు చర్యలు చేపట్టామని ప్రెసిడెంట్ క్లాడియా తెలిపారు.

## మార్గదర్శక సామాజిక సంస్కర్త సావిత్రాబాయి పూలే

(మొదటి పేజీ తరువాయి)

మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సేవ, విద్య ద్వారా సమాజ పరివర్తనకు జీవితాన్ని అంకితం చేసిన మార్గదర్శకురాలిని మనం గుర్తు చేసుకుంటున్నాము' అని ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. అలాగే సావిత్రిబాయి పూలే సమానత్వం, న్యాయం, కరుణ సూత్రాలకు కట్టుబడి ఉన్నారు. సామాజిక మార్పుకు విద్య అత్యంత శక్తివంతమైన సాధనమని పూలే దృఢంగా విశ్వసించారని మోడీ పేర్కొన్నారు. జ్ఞానం, సాధన ద్వారా జీవితాలను మార్చడానికి ఆమె తన జీవితాన్ని అంకితం చేశారు. దుర్బలమైన అణగారిన వర్గాలకు పూలే చేసిన కృషి, సేవ మానవత్వానికి స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా నిలిచారు. సమ్మిళిత, సాధికారత కలిగిన సమాజాన్ని నిర్మించడంలో దేశం చేస్తున్న ప్రయత్నాలకు పూలే దార్శనికత నిరంతరం మార్గనిర్దేశం చేస్తుందని మోడీ అన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇది ఘనమైన ఆరంభం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఇది రాష్ట్ర ప్రజలకు శుభవార్త అని, కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వ ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల వల్లే ఇది సాధ్య మైందని స్పష్టం చేశారు. "ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త, కొత్త సంవత్సరానికి ఘనమైన

ఆరంభం. మా ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల ప్రభావాన్ని, ప్రత్యేకించి, సకాలంలో మరియు పారదర్శకంగా ప్రోత్సాహకాల పంపిణీ కోసం ఎస్క్రో-ఆధారిత యంత్రాంగాన్ని ప్రవేశపెట్టడం, అలాగే స్పష్టమైన, రంగాల వారీ విధానాలను ప్రవేశపెట్టడం వంటి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కార్యక్రమాల ప్రభావాన్ని ఇది ప్రతిబింబి స్తుంది" అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంపై నమ్మకముంచి పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన ఇన్వెస్టర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక ప్రకారం, ఈ తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా మొత్తం రూ.26.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్ తర్వాత ఒడిశా (13.1 శాతం), మహారాష్ట్ర (12.8 శాతం) రాష్ట్రాలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఈ మూడు రాష్ట్రాలు కలిపి దేశంలోని మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో 51.2 శాతం వాటాను ఆకర్షించడం గమనార్హం.

## డ్రగ్స్ మహమ్మారిపై యుద్ధం

### - కేంద్రమంత్రి కింజరాపురామ్మోహన్ నాయుడు
### - ఇచ్ఛాపురంలో ముగిసిన అభ్యుదయం సైకిల్ యాత్ర

శ్రీకాకుళం - సూర్య వాస్తవం

దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఎపిలో ఉండేవని, ఆ పరిస్థితి మార్చడానికి డ్రగ్స్ మహమ్మారిపై యుద్ధం చేస్తున్నామని కేంద్రపౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నుంచి ఇచ్ఛాపురం వరకు పోలీసుశాఖ చేపట్టిన అభ్యుదయం యాత్ర ముగింపు సందర్భంగా సురంగి రాజా మైదానంలో శనివారం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఎపి డ్రగ్స్‌కి క్యాపిటల్ ఉండేదని విమర్శించారు. జగన్ హయాంలో గిరిజనులను బలిపశువులను చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పైలాన్‌ను హెూంమంత్రి వంగలపూడి వనిత ఆవిష్కరించి మాట్లాడుతూ గంజాయి మత్తులో విద్యార్థులు తమ కన్న తల్లిదండ్రులపైనే దాడులు చేయడం కలచి వేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్‌కు అలవాటు పడి యువత తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని హితవుపలికారు. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వ అరాచక పాలనలో యువత మత్తుకు బానిసలయ్యారని విమర్శించారు. ఐజి గోపీనాథ్‌జెట్టి మాట్లాడుతూ యాత్ర ద్వారా డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో మంచి అవగాహన కల్పించగలిగామని వివరించారు. అభ్యుదయం యాత్ర ముగింపులో కేంద్రమంత్రి సైకిల్ తొక్కి అందరినీ ఉత్సాహ పరిచారు. ఈ నేపథ్యంలో జరిగిన సాంస్కృతిక ప్రదర్శలు అందరినీ అలరించాయి. పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను అతిథులు సందర్శించారు. కార్యక్రమంలో ఈగల్ ఐజి ఎ రవికృష్ణ, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్‌పి కెవి మహేశ్వరరెడ్డి, ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష, ఎన్ ఈశ్వరరావు, పోలీస్‌శాఖకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆరే దోషి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలన్నదే తమ ఆలోచనని ఆయన తెలిపారు. 'దేవుడి మీద ఆన.. నేను ఉన్నంత వరకు తెలంగాణ ప్రజల హక్కులకు భంగం కలగనీయను' అని సీఎం భావోద్వేగంతో చెప్పారు. ఈ విషయంలో తమ ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించొద్దని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు హితవు పలికారు. అలా చేస్తే తమ తోలు తీస్తామన్న వారి నాలుకలు కోస్తామంటూ ఘాటుగా హెచ్చరించారు.

శనివారం శాసనసభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ 'నీళ్లు-నిజాలు' అనే అంశంపై స్వల్పకాలిక చర్చను చేపట్టారు. అంతకుముందు సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను ఇచ్చారు. అనంతరం జరిగిన చర్చలో%ౌ%కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు పాల్గొన్నారు. వారు లేవనెత్తిన పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ%ౌ% అంకెలు, సంఖ్యలు, గణాంకాలతో కూడిన వివరాలను ఉదహరిస్తూ సుదీర్ఘంగా ప్రసంగించారు. రాత్రి 7.22 గంటలకు మొదలైన ఆయన ప్రసంగం రాత్రి 10 గంటలకు ముగిసింది. ఈ సందర్భంగా సీఎం%ౌ% ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్‌పైన, మాజీ మంత్రి హరీశ్‌రావుపైన, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైన ఆయన నిప్పులు చెరిగారు. కేసీఆర్‌తోపాటు బీఆర్ఎస్ సభ్యులెవరూ సభకు రాకపోవటాన్ని ప్రస్తావిస్తూ సెటైర్లు, వ్యంగ్యాస్త్రాలతో కూడిన విమర్శలను గుప్పించారు.

బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌లో రాష్ట్రం తరపున బలమైన వాదనలను వినిపించటం ద్వారా ఏడాదిలోగా అన్ని ప్రాజెక్టులకు అనుమతులు తెప్పిస్తామనే ఆశాభావాన్ని సీఎం ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. తద్వారా వాటిని పూర్తి చేస్తామంటూ హామీనిచ్చారు. తెలంగాణ నీటి వాటాల విషయంలో ఎవ్వరితోనైనా కలబడతాం తప్ప తలవంచబోమని ఆయన స్పష్టం చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లు, అనుభవజ్ఞులు, మేధావులు, ఉన్నత విద్యావంతులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవ చేసే అదృష్టం తనకే దక్కిందని చెప్పారు. అలాంటి ప్రజల రుణం తీర్చుకునేందుకు శాయశక్తులా కష్టపడతానని తెలిపారు. నీటి వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందంటూ అసెంబ్లీ బయట గగ్గోలు పెడుతున్న బీఆర్ఎస్ అధినేత, ఆ పార్టీ నేతలు.. సభకు ఎందుకు రావటం లేదని ప్రశ్నించారు.

శాసనసభకే రానప్పుడు వారికి ఎమ్మెల్యే పదవులు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవులు ఎందుకంటూ ప్రశ్నించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌ను తన ఇంటికి పిలిపించి, పంచభక్ష పరమాన్నం పెట్టిన కేసీఆర్.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు ఓకే చెప్పారంటూ ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేటి ఏపీ సీఎం చంద్రబాబుపై ఒత్తిడి చేసి, కేంద్రాన్ని ఒప్పించి, మెప్పించి, ఆ స్కీమ్‌ను నిలుపుదల చేయించామని వివరించారు. ఇదీ తమ చిత్తశుద్ధంటూ వ్యాఖ్యానించారు. విషయం, సబ్జెక్టు ఉన్న వారిని వ్యక్తులుగా తాము గౌరవిస్తామని, అదే సమయంలో హక్కులకు భంగం కలిగిస్తే మాత్రం తిరగబడతామని హెచ్చరించారు. అందువల్ల మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి రేవంత్ హితవు పలికారు.

**రూ.55 వేల కోట్ల కోసమే**

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి జూరాల వద్ద ప్రారంభించాల్సిన దాన్ని, శ్రీశైలం వరకు పొడిగించటం వెనుక పెద్ద కతే ఉందని సీఎం ఎద్దేవా చేశారు. కాంట్రాక్టర్లతో కలిసి రూ.55 వేల కోట్లను కొల్లగొట్టేందుకే కేసీఆర్ ఇలాంటి స్కెచ్‌ను వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన దుర్మార్గం వల్ల ఆ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరారూ నీరివ్వలేదని విమర్శించారు. 'పాలమూరు-రంగారెడ్డి' అనేది కేవలం తాగునీటి కోసం ఉద్దేశించి తప్ప సాగునీటి ప్రాజెక్టు కాదంటూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి సుప్రీంకోర్టు దాకా గగ్గోలు పెట్టింది బీఆర్ఎస్ నేతలు, ఆనాటి సీఎం కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. వారు చేసిన ఈ నిర్వాకం వల్ల ఎన్జీటీ రాష్ట్ర ప్రభుత్వానికి భారీ ఎత్తున పెనాల్టీలు విధించిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్‌కు సాగునీటిని ఇవ్వాలి, అక్కడకు పరిశ్రమలు రప్పించాలనే ఉద్దేశమే కేసీఆర్‌కు లేదని దుయ్యబట్టారు. అందువల్లే పాలమూరు-రంగారెడ్డిని పక్కనబెట్టారని విమర్శించారు.

**బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి దామోదర**

ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం.. స్పీకర్ అనుమతితో వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.. ప్రయివేటు యూనివర్సిటీల బిల్లును సభలో ప్రవేశపెట్టారు. అనంతరం సభను సోమవారం ఉదయం 10 గంటలకు వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

**మాట్లాడే అర్హత, నైతిక హక్కు మీకుందా?**

తెలంగాణకు, ఇక్కడి నీటి వాటాలకు అడుగడుగునా అన్యాయం చేసిన కేసీఆర్‌కు.. వాటి గురించి తమ ప్రభుత్వాన్ని అడిగే హక్కు, మాట్లాడే నైతిక అర్హత ఉన్నాయా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఏపీ, తెలంగాణ నీటి వాటాలకు సంబంధించి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌లో గత 21 ఏండ్లుగా వ్యాజ్యాలు కొనసాగుతున్నాయని సీఎం తెలిపారు. రాబోయే 20 ఏండ్ల కాలంలోనైనా అవి పరిష్కారమవుతాయా? అని ప్రశ్నించారు.

అలాంటప్పుడు ఆ ట్రిబ్యునల్ చెప్పిన దాని ప్రకారమే నడుచు కుంటామంటూ మన నీటి హక్కులను ఆంధ్రాకు ఎలా తాకట్టు పెడతారంటూ కేసీఆర్‌ను ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి అనేది కేవలం తాగునీటి కోసమే ఉద్దేశించిందంటూ ఆనాటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో ఎన్జీటీలో పిటిషన్ వేసింది నిజం కాదా? అని నిలదీశారు. ఇవన్నీ నూటికి నూరుపాళ్లు నిజాలని, తానెక్కడి నుంచో ఆకాశం నుంచి తీసుకొచ్చి చెబుతున్న విషయాలు కావని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 2015 నుంచి 2023 వరకు అధికారంలో ఉన్నది బీఆర్ఎస్సే కదా? మరి ఆ కాలంలో పాలమూరు-రంగారెడ్డికి ఎందుకు డీపీఆర్ తయారు చేయలేదంటూ ప్రశ్నించారు

# ఎస్‌విఎస్ కెమికల్ ఇండస్ట్రీలో అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఒక ప్రపంచాన్ని సృష్టించే అంత బలం ఉందన్నారు. తెలుగు భాష వల్లే మనకు గుర్తింపు లభించిందని, మనమందరం భాషా బంధువులమన్నారు. తెలుగు ఉపాధ్యాయులకు సమాజంలో ఇవ్వాల్సినంత గౌరవం ఇవ్వడం లేదనేది తన భావన అని, తెలుగు బోధించే ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూనే, భాషను కూడా కాపాడు కోవాలన్నారు. రాజ్యాంగం రచించిన అనంతరం చివర్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ రాత్రింబవళ్లు కష్టపడి ఇంత పెద్ద మంచి రాజ్యాంగం రచించినా, దానిని నడిపించే మనుషులు సరైన వాళ్లు కాకపోతే రాజ్యాంగం వల్ల ఏమీ లాభం లేదన్నారు. మన దగ్గర మంచి ప్రవర్తన కలిగిన మనుషులు ఉంటే ఇంత పెద్ద రాజ్యాంగం అవసరం లేదని అన్నారు. మంచి క్యారెక్టర్ ఉంటే అంతకు మించినది లేదన్నారు.

**తెలుగు భాష కోసం అవసరమైతే అసెంబ్లీలో తీర్మానం : స్పీకరు అయ్యన్నపాత్రుడు**

తెలుగు భాష కాదని, అది మన జీవన విధానమని శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. విద్యార్థు లకు ఇంగ్లీషు అవసరమే కాని మాతృభాషను మరువవద్దన్నారు. తెలుగు భాషను అధికారిక కార్యక్రమాల్లో ఉపయోగించడంతో పాటు తెలుగు భాషాభివృద్ధికి ఏమేం చేయాలో సభలో కార్యాచరణ తీర్మానం చేస్తే వాటిని అసెంబ్లీలో చర్చించి అమలు చేసేందుకు తీర్మానం చేయిస్తానన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి ప్రతిబింబించింది ఎన్‌టిఆర్ అని అన్నారు. జస్టిస్ బి రఘురామ్ మాట్లాడుతూ.. ఆధునిక యుగంలో సాంకేతికతలో భాషాభివృద్ధిని పెంచుకోవాలన్నారు. ఇంగ్లీషులో ఇచ్చే తీర్పులు తెలుగులో ఇవ్వడం ద్వారా సామాన్యులకు సైతం అందులో ఏముందో అర్థమవుతుందన్నారు. ఇందు కోసం ఇంగ్లీషు పదాలకు తెలుగులో పర్యాయపదాలు సృష్టించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తానా మాజీ అధ్యక్షుడు తోటకూర ప్రసాద్ మాట్లాడుతూ.. పిల్లలు తెలుగులో మాట్లాడలేకపోతే అందుకు ఆ విద్యార్థుల తల్లిదండ్రులు తలదించుకోవాలన్నారు. ప్రపంచంలో మనం ఎక్కడున్నా మాతృభాషను మరువకూడదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఏ పెద్ద కంపెనీని తీసుకున్నా అందులోని సిఇఒల్లో అత్యధికంగా భారతీయులే ఉంటారని అందులోనూ తెలుగు వారే ఎక్కువగా ఉంటారన్నారు. సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రాబోయే కాలమంతా సృజనాత్మకతపై ఆధారపడి ఉంటుందన్నారు.

ప్రపంచంలో ఉన్నత స్థానాలకు ఎదిగిన ప్రతి ఒక్కరిని గమనించినా అందరూ మాతృభాషలో విద్యనభ్యసించినవారేనన్నారు. సభ ప్రారంభానికి ముందు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ, స్పీకరు అయ్యన్నపాత్రుడు, గజల్ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేశారు. సభలో అవధానం ఆవశ్యకత గురించి మాశర్మ, కరిమెల్ల ప్రసాద్, సమన్వయకర్త పి రామచంద్రరాజు, విశ్వంజి మహారాజ్ తదితరులు ప్రసంగించారు.

## సావిత్రిభాయి పూలే స్ఫూర్తితో పాలన : మంత్రి సవిత

అమరావతి - సూర్య వాస్తవం



అణగారిన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిభాయి పూలే స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని బిసి సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. విజయవాడలోని బిసి భవన్‌లో సావిత్రిభాయి పూలే జయంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సావిత్రిభాయి గొప్ప సంఘ సంస్కర్త, సామాజిక విప్లవకారిణి అని కొనియాడారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా స్త్రీ విద్య కోసం కృషి చేశారన్నారు. అంతకుముందు ఎపి బిసి ఉద్యోగుల ఫెడరేషన్ కేలండర్‌ను మంత్రి సవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమశాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, అదనపు డైరెక్టర్ చంద్రశేఖర్, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు వీరంకి గురుమూర్తి, నందం అబద్దయ్య, పి ఈశ్వర్, శ్రీధర్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నేల నాకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చింది

(మొదటి పేజీ తరువాయి)

పోటీ చేసే మనస్తత్వం జనసేనలో పెరగాలని సూచించారు. పోటీ పడినప్పుడే అనుభవం వస్తుందని, ప్రజల మధ్య ఉండగలమని అన్నారు. వ్యక్తిగతంగా తనకు ఎవరూ శత్రువులు కాదని ఆయన స్పష్టం చేశారు. తమ పోరాటం వ్యక్తులపై కాదని, విధానాలపైనే అని అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం, సరైన విధానాల కోసం మాత్రమే జనసేన రాజకీయాల్లో పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి జన సైనికుడిపై ఉందని అన్నారు. వంద మైళ్ల దూరం కూడా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. జనసేన ప్రయాణం ఇప్పుడు బలంగా మొద లైందని, ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కార్యకర్తల సమావేశంలో ఆయన సూచించారు. అం జన్న సన్నిధి తనను కాపాడిందని పవన్ కల్యాణ్ అన్నారు. కష్ట కాలంలో ఆధ్యాత్మిక బలం తనకు అండగా నిలిచిందని ఆయన అన్నారు.

# సంపాదకీయం

## కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్...



అగ్రరాజ్యం అమెరికా విదేశీ ఉద్యోగులను తగ్గిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అమెరికా వెళ్లాలని భావిస్తున్న ప్రయాణికులకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చేలా టూరిస్ట్ వీసా ఫీజులను యూఎస్ భారీగా పెంచింది అన్న వార్తలు ఇప్పుడు హల్చల్ చేస్తున్నాయి. ఈ నిర్ణయంతో ముఖ్యంగా భారతీయులు, విద్యార్థులు, పర్యాటకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక విదేశీ ఉద్యోగులపై కక్ష గట్టాడు. ముఖ్యంగా భారతీయులను వెళ్లగొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు.నూతన సంవత్సరాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ మార్పులు అమల్లోకి తీసుకువచ్చినట్లు చెప్తున్నారు. దీని ప్రకారం ఇప్పటివరకు 17 వేల రూపాయలు వీసా ఫీజుగా చెల్లిస్తే, ఇకపై 40వేల రూపాయలు వీసా ఫీజుగా చెల్లించాలి. కానీ ఇందులో కొంత ఉపశమనం ఇచ్చే వార్త కూడా యూఎస్ ప్రభుత్వం చెప్పింది, ఎవరైతే యూఎస్ వెళ్లి తిరిగి చెప్పిన సమయంలోనే తిరిగి వస్తారో వారికి వీసా ఇంటిగ్రిటీ ఫీజుగా వసూలు చేసే 250 డాలర్లు తిరిగి ఇస్తారని చెప్తున్నారు. అయితే యూఎస్ తాజా నిర్ణయం అయిన వీసా ఫీజుల పెంపుతో విదేశీ ప్రయాణ ఖర్చులు మరింత పెరిగే అవకాశముంది. ఇప్పటికే విమాన టికెట్లు, హోటల్ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో తాజా నిర్ణయం ప్రయాణికులపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. ముఖ్యంగా అమెరికాకు టూరిజం, బిజినెస్, కుటుంబ సభ్యుల సందర్శన కోసం వెళ్లే వారికి ఈ నిర్ణయం ఇబ్బందికరంగా మారింది. డాలర్ డ్రీమ్స్! అమెరికాలో ప్రస్తుతం ఉత్పన్నం అవుతున్న పరిస్థితులు.. భారతీయ మిడిల్ క్లాస్ ను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

ఈ విషయం అందరూ పదేపదే చర్చించుకుంటున్నారు. అయితే.. ఎందుకు ఆందోళన చెందాలి? అనేది ముందుగా మనం ఆలోచించాలి. అమెరికాలో ఉద్యోగాలు ఇక తగ్గిపోతాయనే భయం, అమెరికాకు చేసే ఎగుమతులు మందగిస్తాయనే భయం.. మిగిలిన యావత్ ప్రపంచాన్ని కూడా ఆందోళనకు గురిచేస్తుండవచ్చు. కానీ కొంచెం లోతుగా, భిన్నంగా ఆలోచిస్తే ఇవన్నీ కూడా అర్థం లేని భయాలే అనిపిస్తుంది. అధిక సంపాదన, అధిక లాభాలు.. ఇలా 'అధిక' అనే పదాన్ని పట్టించుకోకపోతే గనుక.. ఇక ఎవ్వరికీ ఏ చింతా లేదు. నిజానికి ఈ భయాలు మనం పరాధీనులుగా మారిపోతున్నామా అనే అనుమానాన్ని మనకు కలిగిస్తున్నాయి. అమెరికాలో చదువులకోసం లక్షలు కాదు కదా.. కోట్ల రూపాయలు అయినా ఖర్చు పెట్టడానికి మిడిల్ క్లాస్ కూడా సిద్ధమవుతున్నారు. అందరిలోనూ ఇప్పుడు ఆందోళనే.అమెరికాలో పై చదువుల కోసం వెళ్లే వారు నిజంగానే చదువు మీద శ్రద్ధతో వెళుతున్నారా? 'భారత దేశంలో దొరకని నాణ్యమైన విద్య నేర్చుకోవచ్చు' అనే నమ్మకంతో వెళుతున్న వారు ఎందరు? కనీసం ఒక్క శాతం అయినా కేవలం ఇక్కడ నేర్చిన విద్యను మరింత మెరుగుపరుచుకోవడానికి మాత్రమే అమెరికాకు వెళ్లి రావాలని అనుకునే వాళ్ళు ఉన్నారా? ఈ ప్రశ్నలకు ఉన్నారని జవాబు చెప్పడం చాలా కష్టం. అమెరికా చదువుల కోసం వెళుతున్న వారిని కదలిస్తే.. అక్కడి డాలర్ల సంపాదన గురించి.. ఇక్కడకు అక్కడకు సంపాదనలో ఉండే తేడా గురించిన ఆశ కనిపిస్తున్నదే తప్ప.. అక్కడి చదువులు తమను ఎంత పదును పెడుతున్నాయనే చర్చ ఎప్పటికీ ఉండదు.అమెరికాలో చదువుకోవడానికి వెళుతున్న విద్యార్థులు కూడా అన్ని రకాల నిబంధనలను అతిక్రమించి.. చిరుద్యోగాలు, కూలిపనులు చేసుకుంటూ డాలర్లు సంపాదించడానికి వెళ్లిన తొలిరోజునుంచి దృష్టి పెడుతుండడాన్ని కూడా మనం గమనినంచాలి. ట్రంప్ సుంకాలు విధించినప్పటినుంచి భారత్ నుంచి ప్రధానంగా ఫార్మా, ఆక్వా తదితర రంగాలు ప్రభావితం అవుతాయని అంతా అంచనా వేస్తూ వచ్చారు. ఈ రంగాలు దెబ్బతింటాయని, ఎగుమతులు తగ్గుతాయని, ఆ పరిశ్రమల మీద ఆధారపడిన వేలమంది జీవితాలు గందరగోళంలో పడతాయని రకరకాల వ్యాఖ్యానాలు వినిపిస్తూ వస్తున్నాయి. అయితే ఈ రంగాలతో సంబంధం లేని, అమెరికా పరిణామాలతో సంబంధంలేని సగటు భారతీయుల వాదన మరోరకంగా వినిపిస్తూ ఉంటుంది.ఆక్వారంగమే తీసుకుందాం. అమెరికా ఎగుమతుల పుణ్యమాని.. వేల ఎకరాల సారవంతమైన పంట భూములు చేపల, రొయ్యల చెరువులుగా మారిపోయాయి. దీని వల్ల.. భూసారం దెబ్బతింటోంది. పర్యావరణానికి అనన్యమైన హాని జరుగుతోంది. భూగర్భజలాలు కూడా నాశనం అవుతున్నాయి. రకరకాల కాలుష్యాలు పెరుగుతున్నాయి. ఇదంతా పర్యావరణ వేత్తలు ఆక్వారంగం విశ్వరూపం గురించి వెలిబుచ్చే ఆవేదనలు. అదేసమయంలో సగటు వ్యక్తుల వాదన ఇంకోటి కూడా ఉంది. మన ఆక్వా ఉత్పత్తుల్లో అత్యంత నాణ్యమైన రొయ్యలను భారతీయ మార్కెట్ కు అస్సలు అందుబాటులో ఉంచకుండా పూర్తిగా ఎగుమతులు చేసేస్తున్నారనేది ఒక వాదన. ఇక్కడి నేలలను నిస్సారం చేస్తున్నారు.. ఇక్కడి వనరులను వాడుకుంటున్నారు. ఇక్కడి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారు. అంతా కలిపి వాటిని తినే భాగ్యం మాత్రం విదేశాలకే ఉండాలన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.. అని వారు వాదిస్తున్నారఇప్పుడు ఈ సుంకాలు ఆక్వా పరిశ్రమ మీద ప్రభావం చూపిస్తే.. ఆ రంగం తక్కువ నష్టాలతో బయటపడడానికి వేరే ప్రత్యామ్నాయమే లేదా? అనేది ప్రధానంగా ఆలోచించాల్సిన సంగతి. ఇతర దేశాలకు ఎగుమతులు చేసుకుంటే మాత్రమే అధిక లాభాలు దక్కుతాయా? భారతీయ మార్కెట్ ఎప్పటికీ.. తమ నాణ్యమైన రొయ్యలను కొనుగోలు చేసే శక్తితో లేదని వారు అనుకుంటున్నారా? అనేవన్నీ కూడా చర్చకు రావాల్సిన అంశాలే. ఏదిఏమైనప్పటికీ మోడీ చెప్పిన మాట నిజం. ఇతరులమీద ఆధారపడడం అనేదే మనకు అసలైన శత్రువు. రొయ్యల పరిశ్రమకు సంబంధించిన వారు కూడా స్వదేశీ మార్కెట్ ద్వారానే గరిష్టమైన లాభాలు సంపాదించుకోవడం ఎలాగో అన్వేషించగలిగిన నాడు.. ట్రంప్ కాదు కదా.. అంతకంటె బలమైన, అంతకంటె క్రూరమైన ప్రపంచ పాలకుడు మరొకడు అవతరించినా కూడా.. మనల్ని ఎలాంటి ఒత్తిడికి గురిచేయలేడు అనేది వాస్తవం.కొంచెం పచ్చిగా చెప్పుకోవాలంటే.. అక్కడ ఎమ్మె?స్ డిగ్రీ చేయడం అనేది.. అక్కడ ఉద్యోగం దొరకబుచ్చుకోవడం కోసం ఒక సాకు మాత్రమే. ప్రధాన లక్ష్యం.. సంపాదనే. ఆ క్లారిటీ అందరికీ ఉన్నది గనుకనే.. తొలినాటినుంచి సంపాదన మీద దృష్టిపెడుతూ వస్తున్నారు.ఈ క్రమంలో హెచ్?1బీ వీసా నిబంధనలు కఠినతరం చేశారు. వీసా ఫీజు రూ.లక్ష డాలర్లకు పెంచారు. తాజాగా వీసా కేటాయింపు ప్రక్రియలో ర్యాండమ్ లాటరీ వ్యవస్థను మార్చి, వేతనం, నైపుణ్యాల ఆధారంగా జారీ చేయాలని నిర్ణయించారు.

ఈ మార్పులు ఫెడరల్ రిజిస్టర్లో ప్రచురితమయ్యాయి. 2027 ఆర్థిక సంవత్సరం క్యాప్ రిజిస్ట్రేషన్ నుంచి అమలవుతాయి. ఇకపై అధిక వేతనాలు పొందే నిపుణులకు ఎంపిక అవకాశాలు గణనీయంగా పెరుగుతాయిఅమెరికా కార్మిక శాఖ, హెచ్?1బీ ఉద్యోగుల వేతనాలను నాలుగు లెవల్స్గా వర్గీకరించింది.ఎంట్రీ?లెవల్ వర్కర్లు ? ర్యాండమ్ లాటరీలో ఒక్కసారి మాత్రమే పాల్గొంటారు (ఛాన్స్ 15% తగ్గుతుంది)మధ్యస్థ నైపుణ్యం? రెండుసార్లు ఎంపిక అవకాశం (31% ఛాన్స్). అధిక నైపుణ్యం ? మూడుసార్లు ప్రవేశం (46% అవకాశం).అత్యధిక వేతనం ? నలుసార్లు లాటరీలో పాల్గొనవచ్చు ( (61% ఎంపిక ఛాన్స్). హెచ్?1బీ/హెచ్?4 అపాయింట్మెంట్ ఆలస్యాలతో భారతీయ వలసదారులు ఇబ్బంది పడుతున్నారు. చట్ట ఉల్లంఘనలకు క్రిమినల్ కేసులు, జరిమానాలు విధిస్తామని హెచ్చరించింది. ట్రంప్ పరిపాలన అక్రమ వలసలను అరికట్టి, సరిహద్దులు, పౌరుల భద్రతకు కట్టుబడి ఉందని స్పష్టం చేసింది.

# ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి లూయిస్ బ్రెయిలీ



ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి లూయిస్ బ్రెయిలీ.. ఆయన ఫ్రాన్స్ దేశంలో పారిస్ నగరానికి 20 మైళ్ళ దూరంలోనున్న మారుమూలలో నున్నటువంటి రాన క్రూవె గ్రామంలో మౌనిక్ సైమన్ దంపతులకు జనవరి 4, 1809లో జన్మించారు. దారిద్ర్య రేఖకు మైళ్ళ దూరంలోనున్న నిరుపేద కుటుంబం, మౌనిక్ సైమన్ దంపతులకు ముగ్గురు సంతానంలో చివరి వాడే లూయిస్ బ్రెయిలీ. మౌనిక్ సైమన్ దంపతులు వృత్తిరీత్యా చర్మకారులు. లెదర్ ఉపయోగించి జీన్లు, రకాల సామాగ్రి తయారుచేసి చుట్టుపక్క ఊళ్లల్లో అమ్ముకుంటూ పోషణ సాగించ వారు. లూయిస్ బ్రెయిలీ చాలా చురుకైనవాడు. మూడు సంవత్సరాల వయసున్నప్పుడే వాళ్ళ అన్న పుస్తకాలు చదివేవాడు. తన తండ్రితో ఒక రోజు గుర్రపు జీన్లు తయారుచేసుకునే వాళ్ళ షాపుకు వెళ్ళాడు. అక్కడున్న పదునైన చువ్వ, కత్తులతో తండ్రిని అనుకరిస్తున్నాడు. తండ్రి కూడా పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఈసారి మాత్రం పదునైన కత్తి నాన్నను అనుకరిస్తూ ఉన్న క్రమంలోనే ఎగిరి వచ్చి ఒక కంటిలో గుచ్చుకుంది. స్థానిక హాస్పిటల్లో వైద్యునికి తల్లిదండ్రులు చూపించారు. బీదరికం కారణంగా మంచి వైద్యం అందించ లేకపోవడంతో కంటిచూపు మొత్తం పోయింది. మొదట ప్రమాదానికి గురైన కన్ను కొంత కాలానికే ఇన్ఫెక్షన్ అయి రెండవ కంటిచూపు తన 5వ ఏట పూర్తిగా కోల్పోయి అంధత్వానికి దారితీసింది. అందరిలాగానే తన కొడుకు చదువుకోవాలనే ఆశయంతో మౌనిక్ సైమన్ దంపతులు లూయిస్ బ్రెయిలిని అక్క అన్నతో పాటుగా వారి గ్రామంలో నున్న పాఠశాలకు పంపించారు.

ఆ పాఠశాలలో బ్రెయిలీ కనబరిచిన అద్భుత ప్రతిభను గమనించిన తన తండ్రి చెక్కపై మేకుల అక్షరాల రూపంలో బిగించి వాటిని తాకడం ద్వారా బ్రెయిలీకి అక్షర జ్ఞానం కలిగించాడు. చదువుకోవాలనే పట్టుదలను తన తెలివితేటల్ని చూసి ఉపాధ్యాయులే ఆశ్చర్యానికి గురైయ్యేవారు. ప్రపంచంలో మొదటగా 1784లో వాలంటీస్ హవే చేత ప్రారంభం అయిన అంధుల పాఠశాలలో పుస్తకాలు అన్నీ కాగితంపై మేకులతో ఉబ్బెత్తుగా చేసి అంధులు తడిమడం ద్వారా గుర్తుపట్టేట్లు చేసి విద్యాబోధన చేసేవారు. ఈ పుస్తకాలు పెద్దగా బరువుగా ఖరీదైనవిగా ఉండడంవల్ల వీటి ద్వారా విద్యాభ్యాసం సాధ్యపడేది కాదు. దీనితో సంతృప్తి చెందనటువంటి లూయిస్ బ్రెయిలి 1821లో చార్లెస్ బార్ బెరియన్ అను సైన్యాధికారి రూపొందించినటువంటి పాఠశాలలో రహస్య డీకోడ్ భాష ద్వారా సైనికులకు 12 చుక్కలతో మాత్రమే శిక్షణను ఇచ్చేవాడు. బార్ బెరియన్ పాఠశాలలో చేరి 12 చుక్కల లిపితో కొంత కాలం చదువుకొనసాగింది. దానితో సంతృప్తి చెందకుండా దానిపై అనేక పరిశోధనలు చేయడం ప్రారంభించాడు. దాదాపు 11 సంవత్సరాల పరిశోధనల అనంతరం 1832లో అభివృద్ధి చెందిన సరళ పద్ధతిలో చుక్కల లిపిని కనుగొన్నాడు. ఈ లిపికి బ్రెయిలి పేరు మీదగానే నామకరణం చేయడం మూలంగా బ్రెయిలీ లిపి అని పేరు వచ్చింది.

లూయిస్ బ్రెయిలీ మేధాశక్తికి బహుమతిగా నేషనల్ స్కూల్ ఫర్ ది బ్లైండ్ నందు ప్రొఫెసర్ పోస్టుకు 1833లో ఎంపికయ్యారు. లూయిస్ బ్రెయిలి విద్యార్థులకు హిస్టరి, ఆల్జిబ్రా, చరిత్ర పాఠ్యాంశాలు బోధించేవారు. 1831లో 6 చుక్కల లిపిని కనుగొన్నప్పటికి కూడా ప్రశాంతంగా ఉండకుండా నిరంతరం శ్రమిస్తూ 1839లో సున్నితమైన సులభతరమైన డెకాపాయింట్ అను కొత్త పద్ధతిని ఉపయోగించి పేపరుపై రంధ్రాలు సులభంగా చేసే పద్ధతిని కనిపెట్టి బ్రెయిలీ లిపిని అభివృద్ధి పరిచాడు. లూయిస్ మంచి సంగీత విధ్వాంసుడు. ఇతను 1834 - 1839 వరకు ఫ్రాన్స్ దేశంలోనున్న చర్చిల్లో సంగీత ప్రదర్శనలు ఇచ్చేవాడు. వాలంటీస్ హవే చనిపోయిన తర్వాత అనంతరం వచ్చిన అంధుల పాఠశాల ప్రిన్సిపల్గా వచ్చిన డాక్టర్ అలెగ్జాండర్ ఫ్రాన్సిస్, లూయిస్ను చరిత్ర పుస్తకాన్ని మొత్తం బ్రెయిలి లిపిలోకి అనువాదం చేసినందుకు తన ఉద్యోగం నుంచి తీసేసాడు. లూయిస్ బ్రెయిలీ కనిపెట్టిన లిపి ప్రస్తుతమున్న కంప్యూటర్ భాషకు వీలుగా రూపొందించబడిందంటేనే లూయిస్ బ్రెయిలీ ముందు చూపు ఎంతో అర్థమవుతుంది. బ్రెయిలీ లిపి కనుగొనబడిన తర్వాత సమాచార రంగంలో అంధులకు విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. లూయిస్ బ్రెయిలీ చనిపోయిన తర్వాత ఆయన గొప్పతనాన్ని గుర్తించిన ప్రపంచ దేశాలు తన పేరు మీద పోస్టల్ స్టాంపులు, కరెన్సీ విద్యా సంస్థలకు, పట్టణాలకు పేర్లను పెట్టుకుంటు న్నాయి. మన దేశంలో రెండు రూపాయల కాయిన్ను, యుఎ?సఎ ఒక డాలరును, ఫ్రాన్స్, జర్మనీ ప్రపంచ వ్యాపితంగా చెల్లుబాటయ్యే పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. మానసిక సామర్థ్యానికి వైకల్యం అడ్డుకాదని ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చునని అంధుడై అంధుల కోసం ప్రస్తుతం ఉన్న కంప్యూటర్ పరిజ్ఞానానికి అనుకూలంగా చిన్ననాటి నుంచి అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న లూయిస్ను ట్యుబరిక్యులోస్ అను మహమ్మారి వ్యాధి పట్టి పీడించడంతో 1852లో తన సొంత గ్రామం అయిన క్రూవెలో ప్రాణాలు విడిచాడు. లూయిస్ బ్రెయిలీ చనిపోయిన రెండు సంవత్సరాల అనంతరం లిపి ప్రాచుర్యంలోకి వచ్చింది. యూరోపలో 1873 అనంతరం లిపి విస్తరించింది.

# రాయలసీమ జిల్లాలకు మహర్దశ



తిరుపతి- సూర్య వాస్తవం

దేశంలో రెండు కీలక జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం ఆమోదం తెలిపింది. మహారాష్ట్రలో నాసిక్- సోలాపూర్-అక్కల్కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ కారిడార్ నిర్మాణం, ఒడిశాలో ఔఊ-326 విస్తరణ ఈ ప్రాజెక్టులలో ఉన్నాయి. ఈ కారిడార్లు ఏపీతో అనుసంధానం కానున్నాయి. ఈ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్ర నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అంటు న్నారు.. దేశంలో 2 కీలకమైన జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. రూ.20,668 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం ఈ గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ కారిడార్ ప్రాజెక్టును చేపడుతుంది. కేంద్రం ఆమోదించిన ఈ రెండు ప్రాజెక్టుల్లో ఒకటి మహారాష్ట్రలోని నాసిక్-సోలాపూర్-అక్కల్కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ కారిడార్ నిర్మాణం. మరొకటి ఒడిశాలోని ఔఊ-326 (మోహన-కోరాపుట్)ను రూ.1,526 కోట్లతో విస్తరణ. ఈ మెగా ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ కూడా అను సంధానం కానుందిఈ గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ కారిడార్ను సోలాపూర్ వద్ద ప్రస్తుతం నిర్మిస్తున్న సోలాపూర్-చెన్నై 4 వరుసల నేషనల్ హైవేతో అనుసంధానిస్తారు. ఈ గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్రలోని ముఖ్య పట్టణాలైన ముంబై, పుణే, నాసిక్ నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. అలాగే, ఏపీలోని పారిశ్రామిక హబ్లైన ఓర్వకల్లు, కొప్పర్తికి సరుకు రవాణా మెరుగుపడుతుంది. సోలాపూర్-చెన్నై రోడ్డు కర్ణాటకలోని కోస్గి, రాయచూరు, తెలంగాణలోని మహబూబ్నగర్ జిల్లాతో పాటుగా ఏపీలోని కర్నూలు, నంద్యాల, కడప, రేణిగుంట మీదుగా తమిళనాడులోని చెన్నై పోర్టుకు చేరుకుంటుంది.ఈ రెండు కారిడార్లు అనుసంధానమైతే కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్లలో స్థాపించే వివిధ పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పశ్చిమాది రాష్ట్రాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు కూడా ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. సోలాపూర్-చెన్నై హైవేలో భాగంగా కర్నూలు జిల్లాలోని తుంగభద్ర, హంద్రీ నదులపై భారీ బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ కారిడార్ల ద్వారా పశ్చిమ, దక్షిణాది రాష్ట్రాల అనుసంధానం కానున్నాయి. దీని వల్ల కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్లలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చే అవకాశం ఉంది.ఈ కారిడార్ల ద్వారా రాయలసీమలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి, అనంతపురం జిల్లాల ప్రజలు సోలాపూర్ వెళ్లాలంటే, హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి వస్తోంది. సోలాపూర్-చెన్నై హైవే నిర్మాణం పూర్తయితే కర్నూలు, మహబూబ్నగర్, రాయచూరు మీదుగా సోలాపూర్ చేరుకోవచ్చు. దీని వల్ల కర్నూలు నుంచి సోలాపూర్కు దాదాపు 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.మరోవైపు, ఒడిశాలోని ఔఊ-326 రోడ్డును 206 కి.మీ. మేర విస్తరించడానికి కేంద్రం రూ.1,526 కోట్లు కేటాయించింది. దీని వల్ల మోహన-కోరాపుట్ నుంచి రాయ్పూర్-విశాఖపట్నం కారిడార్కు అనుసంధానం ఏర్పడుతుంది. దీనివల్ల ఛత్తీస్గఢ్, ఒడిశా నుంచి విశాఖపట్నం పోర్టుకు సరుకు రవాణా వేగంగా జరుగుతుంది.

ఈ ప్రాజెక్టులు మహారాష్ట్రతో పాటు తెలుగు రాష్ట్రాలకు జీవనాడిలాంటివని, ఉపాధి అవకాశాలు ఎంతగానో మెరుగుపడతాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.దేశంలో 2 కీలకమైన జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. రూ.20,668 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం ఈ గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ కారిడార్ ప్రాజెక్టును చేపడుతుంది. కేంద్రం ఆమోదించిన ఈ రెండు ప్రాజెక్టుల్లో మహారాష్ట్రలోని నాసిక్- సోలాపూర్- అక్కల్కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ కారిడార్ నిర్మాణం ఒకటి కాగా.. ఒడిశాలోని ఔఊ-326 (మోహన-కోరాపుట్)ను రూ.1,526 కోట్లతో విస్తరణ ఈ ప్రాజెక్టులలో ఉన్నాయి. ఈ మెగా ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ కూడా అనుసంధానం కానుంది.ఈ గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ కారిడార్ను.. సోలాపూర్ వద్ద ప్రస్తుతం నిర్మిస్తున్న సోలాపూర్-చెన్నై 4 వరుసల నేషనల్ హైవేతో అనుసంధానిస్తారు. ఈ గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్రలోని ముఖ్య పట్టణాలైన ముంబై, పుణే, నాసిక్ నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. అలాగే, ఏపీలోని పారిశ్రామిక హబ్లైన ఓర్వకల్లు, కొప్పర్తికి సరుకు రవాణా మెరుగు పడుతుంది. సోలాపూర్-చెన్నై రోడ్డు కర్ణాటకలోని కోస్గి, రాయచూరు, తెలంగాణలోని మహబూబ్నగర్ జిల్లాతో పాటుగా ఏపీలోని కర్నూలు, నంద్యాల, కడప, రేణిగుంట మీదుగా తమిళనాడులోని చెన్నై పోర్టుకు చేరుకుంటుంది. ఈ రెండు కారిడార్లు అనుసంధానమైతే కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్లలో స్థాపించే వివిధ పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పశ్చిమాది రాష్ట్రాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు కూడా ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. సోలాపూర్-చెన్నై హైవేలో భాగంగా కర్నూలు జిల్లాలోని తుంగభద్ర, హంద్రీ నదులపై భారీ బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ కారిడార్ల ద్వారా.. పశ్చిమ, దక్షిణాది రాష్ట్రాల అనుసంధానం కానున్నాయి. దీని వల్ల కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్లలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చే అవకాశం ఉంది.ఈ కారిడార్ల ద్వారా రాయలసీమలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి, అనంతపురం జిల్లా ప్రజలు.. సోలాపూర్ వెళ్లాలంటే.. హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి వస్తోంది. సోలాపూర్-చెన్నై హైవే నిర్మాణం పూర్తయితే కర్నూలు, మహబూబ్నగర్, రాయచూరు మీదుగా సోలాపూర్ చేరుకోవచ్చు. దీని వల్ల కర్నూలు నుంచి సోలాపూర్కు దాదాపు 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.మరోవైపు, ఒడిశాలోని ఔఊ-326 రోడ్డును 206 కి.మీ. మేర విస్తరించడానికి కేంద్రం రూ.1,526 కోట్లు కేటాయించింది. దీని వల్ల మోహన-కోరాపుట్ నుంచి రాయ్పూర్-విశాఖపట్నం కారిడార్కు అనుసంధానం ఏర్పడుతుంది. దీనివల్ల ఛత్తీస్గఢ్, ఒడిశా నుంచి విశాఖపట్నం పోర్టుకు సరుకు రవాణా వేగంగా జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు మహారాష్ట్రతో పాటు తెలుగు రాష్ట్రాలకు జీవనాడిలాంటిదని, ఉపాధి అవకాశాలు ఎంతగానో మెరుగుపడతాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

# ప్రపంచ తెలుగు మహాసభలు జరపడం హర్షనీయం

- వైసీపీ ప్రభుత్వం జారీ చేసిన జీవో 85ను రద్దు చేయాలి
- ప్రాథమిక విద్యలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలి
- తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ఉద్యోగాల విషయంలో రెండు శాతం మార్కులు అదనంగా కలపాలి
- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లి - సూర్య వాస్తవం:** జనవరి 3,4,5 తేదీలలో గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలు జరపడం హర్షనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి,తెలుగు భాషాభిమాని డాక్టర్ న రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శనివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలుగు భాష రక్షింపబడాలి అంటే ఈ ఒక్క చర్య ఏమాత్రం చాలదని తులసి రెడ్డి అన్నారు. తెలుగు భాష శరవేగంగా అంతరించిపోతూ ఉందని తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు ఇది ఇలాగే కొనసాగితే అనతి కాలములో మధురమైన మన మాతృభాష తెలుగు భాష మృత భాషగా మారిపోయే ప్రమాదం ఉందన్నారు .కొంత కాలం క్రితం వరకు ప్రపంచంలో ఎక్కువ మంది మాట్లాడే భాషల్లో తెలుగు భాష ఐదవ స్థానంలో ఉండగా ప్రస్తుతం ఏడవ స్థానానికి పడిపోయింది. భారతదేశంలో ఎక్కువ మంది మాట్లాడే భాషల్లో హిందీ తర్వాత తెలుగు రెండవ స్థానంలో ఉండగా ప్రస్తుతం అది నాలుగవ స్థానానికి పడిపోయింది.బెంగాలీ, మరాఠీ రెండు,మూడు స్థానాలను ఆక్రమించాయి.అమ్మ వద్దు - మమ్మీ ముద్దు,నాన్న వద్దు- డాడీ ముద్దు,తెలుగు వద్దు- ఇంగ్లీష్ ముద్దు అనే దుష్ట సంస్కృతి, పరాయి సంస్కృతి రోజురోజుకు ఎక్కువైపోతుంది. గోరుచుట్టు మీద రోకటి పోటులా వైకాపా ప్రభుత్వం పాఠ శాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడుతూ 2019 నవంబర్ 20వ తేదీన జీవో 85 జారీ చేసింది.ఇది ఒక చారిత్రాత్మక తప్పిదం.తెలుగుదేశం నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆ జీవోను కొనసాగించడం శోచనీయం. పర్యవసానంగా తెలుగు మాధ్యమంలో చదివే విద్యార్థుల సంఖ్య రోజురోజుకు తగ్గిపోతూ ఉంది. 16- 3-2026 నుంచి 1- 4-2026 వరకు జరగబోవు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 94 శాతం మంది విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో పరీక్షలు రాయబోతున్నారు.

2024లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో తెలుగు మాధ్యమంలో ఒక్క లక్ష,61 వేల మంది మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 2025 నాటికి 51 వేలకు, 2026 నాటికి 32వేలకు సంఖ్య తగ్గింది.తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్లో తెలుగు భాషకు ఈ దుస్థితి రావడం విడ్డూరం.తెలుగు భాష కోసం, తెలుగు జాతి కోసం, తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు.అటువంటి తెలుగుదేశం పాలనలో తెలుగు భాషకు ఈ దుర్గతి రావడం అత్యంత విషాదకరం మనది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమా లేక ఆంగ్లప్రదేశ్ రాష్ట్రమాఅన్న అనుమానం వస్తూ ఉంది. తెలుగుదేశం పార్టీ త్వరలోనే తన పార్టీ పేరును ఆంగ్ల దేశం అని మార్చుకుంటుందేమోనన్న అనుమానం వస్తుంది.తెలుగు భాష పరిరక్షింపబడాలి అంటే చంద్రబాబు ప్రభుత్వం వెంటనే జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 85 ను రద్దు చేయాలి.పాఠశాల విద్యలో లేదా కనీసం ప్రాథమిక విద్యలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలి. ఉన్నత విద్య ప్రవేశాలలో, ఉద్యోగాలలో తెలుగు మాధ్యమంలో చదివిన వారికి రెండు శాతం అదనపు మార్కులు కలపాలి . అలా చేస్తేనే తెలుగు భాష రక్షింపబడుతుంది.విద్యారంగంలో తెలుగు భాషను రక్షించకుండా ప్రపంచ తెలుగు మహాసభలు జరపడం వల్ల పెద్ద ప్రయోజనం ఉండదు . పంటి నొప్పికి తుంటి మీద కొట్టినట్టు ఉంటుంది రోగం ఒకటి చికిత్స మరొకటి అన్నట్లు ఉంటుంది. కాబట్టి తెలుగుదేశం పార్టీకి తెలుగు భాష పట్ల, ఎన్టీఆర్ పట్ల అభిమానము గౌరవం ఉంటే వెంటనే జీవో 85 రద్దు చేయాలని, ప్రాథమిక విద్యలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలని, ఉన్నత విద్యలో, ఉద్యోగాలలో తెలుగు మాధ్యమంలో చదివిన వారికి రెండు శాతం అదనపు మార్కులు కలపాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కూటమి ప్రభుత్వంతోనే పల్లె ప్రగతి సాధ్యం

### మారెడ్డి జోగిరెడ్డి అజ్జుగుట్టు రఘునాథరెడ్డి





**సింహాద్రిపురం - సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా శనివారంసింహాద్రిపురం మండలంలోని బి.చెర్లోపల్లె గ్రామంలో నూతన పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన జరిగింది.

ఈ కార్యక్రమానికి తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్, సింహాద్రిపురం టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి జోగిరెడ్డి, వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ముఖ్య అతి థులుగా హాజరై భూమి పూజ నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా గ్రామాలను అభివృద్ధి చేయ డమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు నేతలు పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవిదిశా నిర్దేశంలో నియోజక వర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు స్పష్టం చేశారు. పల్లె పండుగ ద్వారా ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచి, ప్రజల వద్దకే పాలనను తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ శ్రీనివాసులు రెడ్డి, ఉపాధి హామీ ఏపిఓ జయ భారతి, పంచాయతీరాజ్ అధికారులు, చెర్లోపల్లె కూటమి నాయకులు కృష్ణార్జున్ రెడ్డి,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంజన్న ఆలయంలో విశేష పూజలు

### ప్రత్యేక అలంకారంలో వీరాంజనేయ స్వామి



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం:** సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ధనుర్మాసాన్ని పురస్కరించుకుని వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని, అంతేకాకుండా మంగళవారం శనివారాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రానున్న ముక్కోటి ఏకాదశి పర్వదినాన వేకువజామున నుండి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు

## ఐ న్యూస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తులసిరెడ్డి



**వేంపల్లి - సూర్య వాస్తవం:** శనివారం వేంపల్లిలో ఐన్యూస్ టీవీ ఛానల్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య మనుగడకు మీడియా గుండెకాయ లాంటిదని మీడియా రంగంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రముఖ పాత్ర వహిస్తుందని,అందులో ఐ న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా మరింత ప్రముఖ మైన పాత్రను పోషిస్తున్నదని అన్నారు. స్థానిక, జిల్లా, రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ వార్తలను శ్రోతలకు వీక్షకులకు ఎప్పటికప్పుడు అందజేస్తూ సామాజిక చైతన్యాన్ని కలిగిస్తున్నదని అన్నారు. ఆధునిక కాలంలో క్యాలెండర్ నిత్యవసర వస్తువుగా తయారైందని, అటువంటి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఐ న్యూస్ టీవీ ఛానల్ వారు ప్రజలకు అందించడం ఆనంద దాయకమన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐ న్యూస్ టీవీ ఛానల్ వేంపల్లి విలేఖరి పి.రామసుబ్బారెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఐచర్ రమణ, శ్రీనివాసులు నామా వినయ్ లక్ష్మీనారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ సంక్షేమమే ఎస్టీయు పరమావధి

### - ఎస్‌టియు కడప జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర్ రెడ్డి





**వేంపల్లి - సూర్య వాస్తవం:** ఉపాధ్యాయ విద్యార్థి సంయుక్త విద్యారంగ సంక్షేమమే ఎస్టియు పరమావధి అని ఎస్టియు కడప జిల్లా అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు వేంపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల లోని పదవ తరగతి విద్యార్థులకు ఎస్టియు రాష్ట్ర సంఘం రూపొందించిన ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్‌ను ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ అధ్యక్షతన అందించడం జరిగింది. ఈ సందర్భంగా సంగమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల హక్కుల సాధన కొరకు మాత్రమే కాకుండా బాధ్యతలకై కూడా నిలబడుతుందని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల సంక్షేమం కొరకు కృషి చేస్తామని సంఘ రాష్ట్ర అకడమిక్ ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్ గత సంవత్సరం సి మరియు డి గ్రూప్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని ఈ మెటీరియల్ ను ఫాలో అయిన చాలామంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని ఈ సంవత్సరం కూడా నూతన ప్రశ్నాపత్రం ఆధారంగా సబ్జెక్టుల వారిగా సామర్థ్యాలవారీగా బ్లూ ప్రింట్ ఆధారంగా మాదిరి ప్రశ్నాపత్రాలు రూపొందించడం జరిగిందని వాటిని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న వేంపల్లి మండలంలోని పదో తరగతి విద్యార్థులకు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ స్పందిస్తూ విద్యార్థుల గురించి ఎంతో ఆలోచిస్తున్న ఎస్ టి యు సంఘ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మెటీరియల్ ఆధారంగా పదో తరగతి పరీక్షలను చక్కగా రాయాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా నాయకులు ధర్మారెడ్డి, జనార్దన్ రెడ్డి, లక్ష్మీనరసింహ, శ్రీనివాస్ రెడ్డి,మండల శాఖ అధ్యక్షులు డిసి గోవిందు మహబూబ్ బాషా అక్బర్ బాషా,వై నరసింహారెడ్డి, సిరాజుద్దీన్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాధ శరణాలయంలో అల్పాహారం ఏర్పాటు

### - వార్డు సభ్యుడు షేక్ ఉమర్,

### వేంపల్లి మండల ఎగ్జిక్యూటివ్ నెంబర్ షేక్ రఫి




**వేంపల్లి - సూర్య వాస్తవం:** స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాధ వృద్ధాశ్రమం వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. శనివారం వైఎస్ఆర్సీపి రాష్ట ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి తనయుడు తుషార్ నాగిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వార్డు సభ్యుడు షేక్ ఉమర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే కేక్ కట్ చేసి వృద్ధులకు పంచిపెట్టారు. అనంతరం ఉమర్ మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు ఎస్వీ సతీష్ రెడ్డి తనయుడైన తుషార్ నాగిరెడ్డి జన్మదిన వేడుకలను అనాధ వృద్దుల మధ్య నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు.ఇలాంటి వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు షేక్ ఖాసీం, అహ్మద్, బాబీ, మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయ్ పూలే



**వేంపల్లి - సూర్య వాస్తవం:** స్థానిక వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేంపల్లి నందు సావిత్రి బాయ్ పూలె జయంతిని ఉమేన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ఎస్ నాగేంద్ర మాట్లాడుతూ, ఈమె ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, కవి, మరియు రచయిత్రి గా గౌరవిస్తారు.ఈమె మహిళా విద్య కోసము అవిశ్రాంతంగా కృషిచేశారు అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వుమన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ డా.లక్ష్మీగారి నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ కుల మత బేధాలు లేకుండా మరియు అణగారిన వర్గాల విద్య కోసము పోరాడారు తన భర్తతో కలిసి 1848 జనవరి 1 న పూణేలోమొట్ట మొదటగా పాఠశాలను ప్రారంభించింది అని తెలియజేసారు.గ్రంధాలయశాఖ అధ్యక్షులు డా. పొట్లన్నగారి మాధవరావు మాట్లాడుతూ సమాజములోని పురుషదిఖ్యా దొరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికి కూడా ఆమె కేవలం జ్యోతి రావు పూలె భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారత దేశములో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలె అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ అధ్యాపకుడు షఫీద్దీన్, పిడి తేజేంద్ర, రేష్మా విద్యార్థులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శనీయం

### - మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు





**వేంపల్లి - సూర్య వాస్తవం:** భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని వేంపల్లె మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎస్టీయూఏపీ రాష్ట్ర అకాడమిక్ ఫోరం రూపొందించిన స్టడీ మెటీరియల్‌ని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు విధ్యార్థినిలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోతరగతి విద్యార్థులు ఎలాంటి భయాందోళన లేని వాతావరణంలో పరిక్షలు రాసేందుకు స్టడీ మెటీరియల్‌ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాం క్షించారు. అంతేకాకుండా ఎస్టీయూఏపీ జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ కుల వివక్షపై 150 ఏళ్ల క్రితమే అవిశ్రాంత పోరాటం చేసిన సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శణీయమని, ప్రతి ఉపాధ్యాయుడు స్ఫూర్తిని పొందాలన్నారు. ఎస్టీయూఏపీ రాష్ట్ర అకాడమిక్ ఫోరం రూపొందించిన స్టడీ మెటీరియల్‌ని రాష్ట్ర వ్యాప్తంగా విధ్యార్థులకు, ఉపాధ్యాయులకు అందు బాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగాంజ నేయులు, ఎస్టీయూఏపీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, ధర్మారెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకట్, ఫకృద్దీన్, జనార్దన్ రెడ్డి, మహబూబ్ బాషా, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# భవన కార్మికుల సంఘం క్యాలెండర్‌ను, డైరీని ఆవిష్కరించిన తులసిరెడ్డి



**వేంపల్లి - సూర్య వాస్తవం:** శనివారం వేంపల్లి లో కడప జిల్లా భవన కార్మికుల సంఘం క్యాలెండర్ ను,డైరీ ని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ క్యాలెండరు డైరీ ప్రస్తుత కాలంలో ప్రతి మనిషికి నిత్యవసరాలు అయ్యాయని అన్నారు. కడప జిల్లా భవన కార్మికుల సంఘం క్యాలెండర్ ను డైరీ ని అవసరమైన సమాచారంతో జిల్లా ప్రజలకు అందించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భవన కార్మికుల సంఘం కడప జిల్లా అధ్యక్షులు బళ్లాలపు రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు మల్లికార్జున,వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు దస్తగిరి, షేక్ బాబు, ఫక్రుద్దీన్, బాలాజీ,అంజి తదితరులు పాల్గొన్నారు.

# బోగేశ్వర స్వామి దేవాలయంలో నిత్య అన్నదానం ప్రారంభం

**- 41 రోజులపాటు**

**శివ స్వాముల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**



**పామిడి- సూర్య వాస్తవం:** పామిడి మండల కేంద్రంలోని పురాతన భోగేశ్వర దేవాలయంలో శివరాత్రి పురస్కరించుకొని శివదీక్ష చేసే ప్రతి ఒక్క శివ స్వాములకు శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ఈ ఏడాదికూడా భక్తిపూర్వకంగా శివ స్వాములు ప్రారంభించారు మండల కాలం 41 రోజున దాతల సహకారంతో గురుస్వాముల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు గురుస్వాములు తెలియ జేశారు ప్రతిరోజు మధ్యాహ్నం అన్నదానం నిర్వహిస్తాము మాల వేసిన స్వాములందరూ భోగేశ్వర స్వామి దేవాలయంలో నేటి నుండి వచ్చే 41 రోజుల పాటు ప్రతిరోజూ మధ్యాహ్నం 12:30 గంటలకు నిత్య అన్నదానం నిర్వహిం చనున్నట్టు గురుస్వామి వారు తెలియజేశారు. అన్నదానానికి ఇచ్చే భక్తాదులు 9959355497.9703280237 సంప్రదించవలసిందిగా కోరుతున్నామని తెలిపారు.

# రాగి సాగులో మెళకువలు, తెగుళ్ల నివారణపై అవగాహన

**- పంట పెరుగుదల, మెరుగు పరిచేందుకు చర్యలు**

**- కడప ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా.ఎన్.కృష్ణప్రియ**



**వేంపల్లి - సూర్య వాస్తవం:** రాగి పంట సాగులో మెళకువలు, తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. శనివారం మండలంలోని ముతుకూరు గ్రామంలో రాగి చిరుసంచులు ప్రయోగ క్షేత్రాన్ని కడప ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా.ఎన్. కృష్ణప్రియ సందర్శించారు. అనంతరం రాగి రకాల్లోని పిపిఆర్-1216, పిపిఆర్-1096 వాటిపై బయోమెట్రిక్ పారామితులను నమోదు చేశారు. అలాగే రాగి పంటలో అగ్గి తెగుళ్లనీ, ఆకు ముడత పురుగు ప్రభావాన్ని గుర్తించి, దీని నివారణకు పలు సూచనలు చేశారు. అంతేకాకుండా పంట పెరుగుదలకు, మెరుగు పరిచేందుకు శాఖీయదశలో 19:19:19 నీటిలో కరిగే ఎరువును బూస్టర్ డోస్ గా పిచికారి చేయాలని, చిరుపొట్ట దశలో 13:0:45 పిచికారి చేయాలని రైతులను సూచించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శివ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీ నెరవేరుస్తున్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** పదవులు శాశ్వతం కాదు.. మనం చేసే పనులే శాశ్వతం" అనే నినాదంతో మైదుకూరు నియోజకవర్గ రూపురేఖలను మార్చేందుకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ శరవేగంగా అడుగులు వేస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు.

**పలుగురాళ్లపల్లె అభివృద్ధి పరుగులు**

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, బ్రహ్మంగారిమఠం మండలంలోని పలుగురాళ్లపల్లె గ్రామంలో స్మశాన వాటిక ఏర్పాటు పనులు శనివారము అత్యంత వేగంగా ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో స్మశానాల దుస్థితిని చూసి చలించిన పుట్టా సుధాకర్ యాదవ్, అధికారంలోకి రాగానే వాటి రూపురేఖలు మారుస్తానని మాట ఇచ్చారు. ఆ మాట ప్రకారం, అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే క్షేత్రస్థాయిలో పనులను పరుగులు పెట్టిస్తున్నారు.

**నేతల పర్యవేక్షణ**

ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ప్రజల కష్టాలను తీర్చడమే లక్ష్యంగా నాయకులంతా సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సొసైటీ బ్యాంకు చైర్మన్ సాంబశివారెడ్డి చెప్పలీ వెంకటేశ్వర్లు, బసిరెడ్డి బాల దుగ్గిరెడ్డి సూచనలతో పనులు వేగంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

**హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

నియోజకవర్గవ్యాప్తంగా స్మశాన వాటికల ఆధునీకరణ చేపడుతుండటంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "పుట్టా అంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే పుట్టా" అనే నినాదం నేడు నియోజకవర్గంలో మారు మోగుతోందని స్థానికులు కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే చేస్తున్న ఈ కృషిపై సర్వత్రా ప్రశంసలు అందుతున్నాయి.ఈ కార్యక్రమంలో బాబు రంజిత్ కుమార్ పలుగురాళ్లపల్లె సి ఎస్ ఐ, సర్పంచ్, టిడిపి నాయకులు మేకల సుధాకర్, నాగయ్య, శీను ,ఉపాధి హామీ సిబ్బంది, మండల నాయకులు, కార్యకర్తలు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మళ్లీ మొదలైన వ్యవసాయ మోటార్లకేబుల్ వైర్లు చోరీ



**లింగాల - సూర్య వాస్తవం:** లింగాల మండలం పరిధిలోని రామట్లపల్లి, చిన్నకూడల, గ్రామాల్లో వ్యవసాయ మోటార్ల వద్ద కేబుల్ వైర్లను పలువురు దొంగలు కత్తిరించుకుపోయారు. శనివారం ఉదయం పొలాలకు నీరు పెట్టేందుకు వెళ్లిన రైతులు ఈ విషయాన్ని గమనించారు. మోటారు"నుంచి మెయిన్ బోర్డు వరకు ఉండే కేబుల్ వైర్లు కట్‌చేసి ఉండటాన్ని గమనించి ఆందోళన చెందారు. మొత్తం 20 మోటార్ల, వరకు లెక్క తేలాయని బాధిత రైతులు, తుమ్మలూరు ఈశ్వర్ రెడ్డి, కొమ్మ విశ్వనాథరెడ్డి, శంకర్ రెడ్డి, సుబ్బరాయుడు, జయరాం రెడ్డి, తదితరులు, తెలిపారు. ఒక్కో మోటారు వద్ద 20 మీటర్ల కేబుల్ వైరు కట్ చేశారని, మీటరు కేబుల్ వైరు రూ.180 చొప్పున ఉందని, ఈ లెక్కన 20 మోటార్ల వద్ద సుమారు రూ.72 వేల, రూపాయల కేబుల్ వైర్లు కత్తిరించేశారని సదరు రైతులు చెప్పారు. పంటలకు నీరు పెట్టాలంటే మళ్లీ ప్రతి మోటారుకు, రూ.3,600 ఖర్చుచేసి కేబుల్ వైరు కొనాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా పోలీసులు రాత్రి సమయాల్లో గట్టి నిఘాపెట్టి దొంగలను పట్టుకుని కేబుల్ వైర్ల చోరీలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**వేంపల్లి - సూర్య వాస్తవం:** తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేంపల్లి నందు శ్రీమతి సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీనివాసుల రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీమతి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన, నిమ్నజాతి వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యంగా బాలిక విద్య కోసం తమ జీవితాన్నే ధారబోసి సమాజంలో చైతన్యం కలిగించిన ధీర మహిళ శ్రీమతి సావిత్రిబాయి పూలే అని అంతేకాకుండా భారతదేశంలో మొట్టమొదటిసారిగా మహిళా ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన గొప్ప వ్యక్తి అని, చదువు ద్వారా సమాజ ప్రగతి చూపించి ప్రపంచానికి చాటిన మహిళ శ్రీమతి సావిత్రిబాయి పూలే అని ఆమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మూఢనమ్మకాలు రాజ్యమేలుతున్న కాలంలో వాటిపై పోరాటం చేసి బాలికల జీవితాలలో వెలుగులు నింపి నేడు ఎంతో మంది మహిళలు వివిధ రంగాలలో సేవలందించే స్థాయికి ఎదిగేలా చేసిన గొప్ప వ్యక్తి శ్రీమతి సావిత్రిబాయి పూలే అని ఆమె సేవలను స్మరించుకున్నారు. వీరి కుటుంబం సమాజసేవకే అంకితమై సమాజ ప్రగతిని చూపించిన ఆదర్శ దంపతులుగా కీర్తింపబడ్డారు. వీరిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత సమాజ అభ్యున్నతికి పాటుపడాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. మహిళా ఉపాధ్యాయులుగా సేవలందిస్తూ అటు కుటుంబాన్ని, ఇటు సమాజాన్ని రెండు కళ్ళుగా భావించి భావి భారత పౌరులను తీర్చిదిద్దుతున్న మహిళ ఉపాధ్యాయులందరికీ జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సందర్భంగా పాఠశాలలో విశిష్ట సేవలు అందిస్తున్న సీనియర్ ఉపాధ్యాయురాలైన శ్రీమతి కృష్ణవేణి మేడం గారిని పూలమాల, దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు - వాహనదారులు రహదారి భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

**- పులివెందుల మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్**







**పులివెందుల - సూర్య వాస్తవం:** విద్యార్థులు మరియు వాహనదారులు రోడ్డు భద్రతా ప్రమాణంలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పులివెందుల మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా పులివెందులలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల యందు విద్యార్థులకు మరియు అదే విధంగా స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు రోడ్డు భద్రత ప్రమాణాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, అధిక వేగాన్ని నియంత్రించుకోవడం, ద్విచక్ర వాహనదారుడు ఇద్దరూ కూడా హెల్మెట్లను తప్పనిసరిగా ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండి తమ ప్రయాణాలను సుఖమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థినీ విద్యార్థులు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇన్‌చార్జికి 17వ వార్డు కమిటీ జాబితా



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డ్ కమిటీ జాబితాను మున్సిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డికి వైసీపీ నాయకులు అందజేశారు. వార్డు ఓటర్ల జాబితాలో నమోదు చేయించుకున్న వార్డ్ సభ్యులు వార్డు కమిటీలు గా ఏర్పడి స్థానిక పాలనలో ప్రజలను భాగస్వాములను చేసే విధానంలో భాగంగా 17వ వార్డు పరిధిలో అర్హత గల వార్డు కమిటీ జాబితాను మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, 17వ వార్డు సభ్యులు మధు, బాబు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సంబంధిత సేవలను వినియోగించుకోవాలి

**- మున్సిపల్ కమిషనర్ రాముడు**



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల పురపాలక సంఘ పరిధిలో నిర్దేశించిన విద్యాసంస్థల లో నిర్వహించు ఆధార్ సంబంధిత సేవలను విద్యా ర్థులు వినియోగించు కొనవలనని పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. భారతదేశంలో ఆధార్ ఒక విశిష్ట గుర్తింపు కార్డుగా ఉన్న నేపథ్యంలో ఆధార్ కార్డుతో ప్రజలు అనేక రకాలైన ప్రభుత్వ పథకాలు పొందుతున్నారని అయినప్పటికీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఆధార్ కార్డు ల బయోమెట్రిక్ అప్డేషన్, డాక్యుమెంట్ అప్డేషన్ పెండింగ్ ఉన్నందున వాటి పరిష్కారం కొరకు నిర్వహించు ఆధార్ స్పెషల్ క్యాంప్స్ ను ప్రజలు సద్వినియోగపరచుకోవాలని వాటిలో భాగంగా జనవరి 5, 6వ తేదీలలో స్వామి వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ శివాలయంలో 7, 8, 9 తేదీలలో శ్రీ వెంకటప్ప ఇంగ్లీష్ మీడియం స్కూల్ భాకరాపురం నందు ఆధార్ స్పెషల్ క్యాంప్స్ నిర్వహిస్తున్న నేపథ్యంలో వీటిని విద్యార్థులు సద్వినియోగ పరచుకొనవలెనని కమిషనర్ పేర్కొన్నారు.

# అనుబంధ శాఖల సమన్వయ సమావేశం



**లింగాల – సూర్య వాస్తవం:** లింగాల మండలం స్థానిక శ్రీ శక్తి భవన్ నందు వ్యవసాయ శాఖ రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం సమన్వయ సమావేశాన్ని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు డిఆర్‌డిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రామాంజనేయులు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్ అమలుచేస్తున్న సహజసిద్ధ భూసారవంత వ్యవసాయ కార్యక్రమాలు, ప్రకృతి వ్యవసాయ విధానాల్లో బయో రిసోర్స్ సెంటర్ ద్వారా అందించే జీవ ఎరువులు, కాషాయాలు, క్రిమి సంహా రకాలు, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అనుసంధాన విధానాల పైన వివరించారు. డ్వాక్రా సంఘాలు, గ్రామ సంఘాలు, మండల మహిళా సమాఖ్య సమావేశంలలో ప్రకృతి వ్యవసాయం పైన ప్రత్యేక ఎజెండా పెట్టి చర్చ చేయాల్సిన అవసరం ఉన్నదని గ్రామీణ ప్రాంతాలలో ఖరీఫ్ పంటల కార్యాచరణ ప్రణాళిక తయారీ చేయడంలో గ్రామసమాఖ్య అసిస్టెంట్లు, డ్వాక్రా మహిళ రైతులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయక్ మాట్లాడుతూ నవధాన్యాలు సాగు ద్వారా భూమిని సహజసిద్ధంగా ఆవు పేడ, ఆవు మూత్రం ద్వారా తయారయ్యే ఎరువులు వాడడం ద్వారా జీవసత్వాలను నింపవచ్చని, ఖర్చులు తగ్గి మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అన్ని గ్రామ పంచాయతీలు అన్ని గ్రామ సంఘాలలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలు ప్రారంభిం చబడుతున్నాయని ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు అవగహనా కార్యక్రమాలకు సహకరిస్తారని వివరించారు. మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం విధానాల్లో వ్యవసాయ మరియు ఉద్యానవన పంటలను పండించే రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవగాహన కల్పించ డంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వివరించారు. తదనంతరం వేముల మండలంలో ఉత్తమ ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తున్న ఆదర్శ రైతులు ఉదయ్ కృష్ణారెడ్డి, నారాయణరెడ్డిలకు దుస్సాలువతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు ఉత్తయ్య,సావిత్రి, సూర్య నారాయణ, లింగారెడ్డి ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జిలు జయ నాయక్ మండల వ్యాప్తంగా గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు, మండల మహిళా సమాఖ్య ఓబీలు, రైతు ఉత్పత్తి దారుల సంఘం బోర్డు మెంబెర్స్, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ రిసోర్స్ పర్సన్ లు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీలో ఇంటర్ క్యాంపస్ హ్యాండ్‌బాల్, సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ పోటీలు



**వేంపల్లి – సూర్య వాస్తవం:** ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో క్యాంపస్‌లో శనివారం 3 ఇంటర్ క్యాంపస్ హ్యాండ్‌బాల్ మరియు సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ ను ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏవో పెనుకొండ రవికుమార్ లు ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో ఆర్జీయూకేటీకి చెందిన నాలుగు క్యాంపస్‌ల జట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కుమారస్వామి గుప్తా మాట్లాడుతూ, ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా పరస్పర స్నేహభావాన్ని బలోపేతం చేస్తుందని అన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయని, క్రమశిక్షణ, సహనం, జట్టుగా పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ విద్య ఉపాధ్యాయులు పి వి రమణారెడ్డి, బాల ఓబయ్య, శంషాద్ బేగం పాల్గొన్నారు.

## కొండేపాటి సత్యనారాయణ చౌదరి మృతి

### - ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సంతాపం



**పెళ్లకూరు – సూర్య వాస్తవం:** ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ సోదరుడు కొండేపాటి సత్యనారాయణ చౌదరి మృతి పట్ల సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మృతుని నివాసానికి చేరుకుని సత్యనారాయణ చౌదరి భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ అపార నష్టం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

**లింగాల – సూర్య వాస్తవం:** పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర , సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు "జాతీయ సేవా పథకం"లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 02 జనవరి నుండి 08 జనవరి వరకు లింగాల మండలం పెద్దకుడాల గ్రామంలో ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్నారు. రెండవ రోజు శనివారం గ్రామంలో ఉన్న పాఠశాల విద్యార్థులకు "డిజిటల్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం" నిర్వహించారు. అనంతరం "పారిశుద్ధ్య పరిశుభ్రత కార్యక్రమం" పెద్దకూడాల గ్రామంలో నిర్వహించారు. ఈ డిజిటల్ , సైబర్ నేరాల అవగాహన కార్యక్రమానికి అవగాహన కల్పించేందుకు మహిళా పోలీస్ ఎమ్. ప్రశాంతి విచ్చేశారు. మహిళా పోలీస్,ఎమ్. ప్రశాంతి మాట్లాడుతూ వాట్సాప్‌లో తెలియని నంబర్ల నుంచి వచ్చిన అనుమానాస్పద లింక్ లను క్లిక్ చేయకూడదని, పండుగ సమయాలలో తెలియని నంబర్ల నుంచి వస్తున్న ఆఫర్ల లింక్ లను కూడా క్లిక్ చేయకూడదని పాఠశాల విద్యార్థులుకు తెలిపి, సైబర్ నేరాలకు గురైతే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. కావున సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అనంతరం ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పారిశుద్ధ్య, పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పరిసరాలలో ఉన్న మురుగునీటి కాలువల పూడికలు తీసివేశారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకము కార్యక్రమ అధికారులు ఇంజినీర్ నజ్మా, డాక్టర్. జయమ్మ అధ్యాపకులు, డాక్టర్ సాయి శ్రీనివాస్, ఎన్.వి. సుబ్బారెడ్డి, పీడి. డాక్టర్ రాజశేఖర్, నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్. ఎస్ విద్యార్థి వాలంటీర్లు, గ్రామంలో ఉన్న పాఠశాల విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.






## ఉచిత కంటి వైద్య శిబిరం

**వేంపల్లి – సూర్య వాస్తవం:** ప్రముఖ వైద్యుడు డా.ఎస్ఎఫ్ బాషా ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి సిబ్బంది వెల్లడించారు. రేపు ఆదివారం (04.01.2026)ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు స్థానిక బాషా హాస్పిటల్ నందు ఈ ఉచిత శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రముఖ కంటి వైద్య నిపుణురాలు డా.సుఫియా వివిధ కంటి సమస్యలపై వైద్య సేవలు అందించనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలతో పాటు చూట్టు ఉన్న గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే నేటి విద్యార్థినులకు, మహిళలకు ఆదర్శం

### - మహిళా ఉపాధ్యాయిని గురు స్వప్నకి ఘనంగా సన్మానం



**బ్రహ్మంగారిమఠం – సూర్య వాస్తవం:** చదువుల తల్లి సావిత్రిబాయి పూలే నేటి విద్యార్థినిలకు మహిళలకు ఆదర్శమని ఆమె యొక్క స్ఫూర్తితో ముందుకెళ్లాలని శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో ఆమె చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దు రాహుల్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ నరసింహ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులుఅరవింద్ రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ లు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలు ముడియం గురు స్వప్న విద్యార్థులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....

భారతీయ సమాజంలో మహిళలు చదువుకోవడం, మహిళలు ఉద్యోగం చేయడం, ఆస్తిలో హక్కు కలిగి ఉండటం నిషేధం ఉన్న రోజుల్లో బాలికల చదువు కోసం అనేక అవమానాలు, బెదిరింపులు ఎదుర్కొంటూనే బాలికల వసతి గృహాలు ఏర్పాటు చేసి చదువులు నేర్పిన భారతీయ మొదటి చదువుల తల్లి మహిళా విద్యావేత్త సావిత్రి బాయి పూలే. అంతే కాదు వితంతువులను, మోసపోయిన మహిళలను చేరదీసి ఆశ్రయమిచ్చి ఆదుకునేందుకు తన చివరి శ్వాస విడిచే వరకు ప్రయత్నించారు. సావిత్రిబాయి పూలే ఆమె తన 9వ యేట 12 యేండ్ల జ్యోతిరావు పూలేను 1840లో వివాహమాడింది. నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు. జ్యోతీరావు పూలె ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైంది. అహ్మద్ నగర్ లో ఉపాధ్యాయ శిక్షణ పొంది, 1848 లో భర్త జ్యోతిరావుతో కలిసి క్రింది కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించింది. ఈ పాఠశాల నడపటం ఉన్నత, అగ్రవర్ణాలకు నచ్చలేదు. దీంతో ఆమెపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్లు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేసేవారు. అన్ని అవమానాలు సహించి స్త్రీలకు ఈ ప్రపంచంలో ఉన్న స్థానాన్ని కల్పించింది. ఆమెను స్మరించుకోవడం మనకు గర్వకారణం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐ న్యూస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**లక్కిరెడ్డిపల్లి –సూర్య వాస్తవం :** 2026వ సంవత్సరం ఐ న్యూస్ క్యాలెండర్ ను లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ గోవిందు సురేష్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫినాయక్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా ఐ న్యూస్ వీక్షకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకొస్తూ విశ్వసనీయతను సంపాదించుకుందని, ప్రజలకు ఉపయోగపడే వార్తలతో పాటు సమాజ అభివృద్ధికి దోహదపడే సమాచారాన్ని అందిస్తున్నందుకు ఐ న్యూస్ ఛానల్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం మల్లినాయుడు ,వేణుగోపాల్, షేక్ మస్తాన్, అహ్మద్ ,రియాజ్ ,దర్బారు, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## నది ప్రాంతాన్ని కలుషితం చేస్తే కఠిన చర్యలు

### - ఇఓ నాగభూషణం రెడ్డి



**వేంపల్లె – సూర్య వాస్తవం:** నది ప్రాంతాన్ని కలుషితం చేస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి హెచ్చరించారు. శనివారం డంపింగ్ యార్డులో వేయాల్సిన చెత్తను పాపాగ్ని నదిలో వేస్తున్న విషయం ఆయన దృష్టికి వచ్చింది. దీంతో ఆయన స్పందిస్తూ మాట్లాడారు. పంచాయతీ పరిధిలో ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయరాదని విజ్ఞప్తి చేశారు. అలాగే పంచాయతీ సిబ్బంది కూడా తమకు సూచించిన డంపింగ్ యార్డులో మాత్రమే చెత్తను వేయాలని ఆదేశించారు. వేంపల్లె గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. క్లీన్, గ్రీన్ పంచాయతీకీ దోహద పడలన్నారు.

## బీసీల భద్రతకు ప్రభుత్వం రక్షణ చట్టం తీసుకురావడం హర్షణీయం

### - ఉమ్మడి కడపజిల్లా అధ్యక్షులు గూడూరు రామచంద్ర



**వేంపల్లె – సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం బీసీల భద్రతకు రక్షణ చట్టాన్ని తీసుకురావడం హర్షణీయమని బీసీ ఫ్రంట్ ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు గూడూరు రామచంద్ర పేర్కొన్నారు. బీసీలపై సామూహిక బహిష్కరణ, దూషణ దాడులు, వేధింపులు, ఇతర ఆగత్యాలకు జరగకుండా ఈ చట్టం ఉపయోగ పడుతుందన్నారు. ఈ చట్టం ప్రధాన ఉద్దేశం బిసి మానవ హక్కుల్ని కాపాడుతుందని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చి బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలవాలని పేర్కొన్నారు. అందు కోసం రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు తమిళనాడు తరహా చట్టం చేయాలని గూడూరు రామచంద్ర ప్రభుత్వానికి సూచించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలు

### - సీఐ టి.నరసింహులు





**వేంపల్లె – సూర్య వాస్తవం:** క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలు అని సీఐ టి. నరసింహులు పేర్కొన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా శనివారం కడప రోడ్డులోని హనుమాన్ జంక్షన్ సమీపంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు, చదువు వంటి నిర్మాణాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను కేవలం వినోదంగా కాకుండా ఐక్యత, సోదరభావం పెంపొందించే సందర్భంగా మలచు కోవాలని, క్రీడా పోటీలు స్నేహపూర్వక వాతావరణంలో, క్రీడాస్ఫూర్తితో జరగాలని కోరారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడల్లో పాల్గొనడమే ముఖ్యమని తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో వివిధ గ్రామాలు, కాలనీలకు చెందిన జట్లు పాల్గొంటుండగా, విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ నరసింహులు, పిఈటీ రాజశేఖర్, టోర్నమెంట్ కార్యనిర్వాహకులు జయరాములు, నారాయణ పసుపులేటి బాబు, అంజి, గంగయ్య గణేష్, గంగిశెట్టి, బాబు, వెంకటేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివ కృష్ణ గోశాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు





**పులివెందుల రూరల్– సూర్య వాస్తవం:** వీరపునాయునిపల్లి మండలం, సంగలపల్లి గ్రామంలో వెలసిన శ్రీ శివ కృష్ణ గోశాలలో శనివారం "పుష్యమాస పౌర్ణమి", "ఆరుద్ర నక్షత్రం" సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా వెంకట్రామిరెడ్డి గురుస్వామి, గోశాల నిర్వహకులు రాజశేఖర్ రెడ్డి, శిష్య బృందం ఆధ్వర్యంలో గోశాలలో మొదట గోపూజ కార్యక్రమము, తదుపరి గణపతి పూజ నిర్వహించారు. పరమేశ్వరునికి పంచామృతాలతో, రుద్ర నమక చమక ములతో అభిషేకం, స్వామి వారికి భస్మాభిషేకం అనంతరం అయ్యప్ప స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం జరిపించారు. ఈ కార్యక్రమం గోశాల నిర్వాహకులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది.

## విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్న లోకేష్ శ్రమను నీళ్లపాలు చేయవద్దు !

**- అనంతపురం జిల్లాలోని విద్యాశాఖలో విపరీతమైన నిర్లక్ష్యం**
**జడ్పీ సమావేశంలో విద్యాశాఖ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి**



**పులివెందుల రూరల్- సూర్య వాస్తవం :** విద్యాశాఖ బలోపేతం కోసం విద్యాశాఖ మంత్రి చేస్తున్నటువంటి శ్రమను అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్వీర్యం చేస్తూ కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతున్నారంటూ శనివారం నిర్వహించిన అనంతపురం జడ్పీ సమావేశంలో ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్యా అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉన్నత లక్ష్యాలతో గత ప్రభుత్వంలో అమలు చేయని ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా డొక్కా సీతమ్మ పథకం ద్వారా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని అయితే ఎక్కడ లేని విధంగా అనంతపురం జిల్లాలో ఆ పథకం అమలులో అనేక లోటుపాట్లు చోటు చేసుకుంటున్నాయని ఇటీవల గార్లదిన్నె మోడల్ స్కూల్లో పరిశీలనలో భాగంగా ఐదు రోజులపాటు గుడ్లను అందజేయ లేదని జిల్లా వ్యాప్తంగా 14 నియోజకవర్గాలతో కలిపి రోజుకు 35 లక్షల చొప్పున అవినీతి జరుగుతోందని వీటన్నింటినీ పర్యవేక్షించాల్సిన బాధ్యత జిల్లా విద్యాశాఖ అధికారులకు ఉన్నప్పటికీ సమస్యలు వారి దృష్టికి వచ్చినప్పటికీ కాంట్రాక్టర్లకు ఎటువంటి నోటీసులు కానీ అందించకుండా ప్రశ్నించినటువంటి ఆయా పాఠశాలల హెడ్మాస్టర్లను వేధించడం జరుగుతుందని, గుడ్ల పంపిణీ జరగకపోయినప్పటికీ జరుగుతున్నాయంటూ ఆయా మండల విద్యాశాఖ సిబ్బంది గణాంకాలు నమోదు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ దయచేసి ఇప్పటికైనా అధికారులు పేద విద్యార్థుల కడుపు కొట్టకుండా ప్రభుత్వ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని మంచి ఫలితాలు రాబట్టాలని లేనిపక్షంలో తామే విద్యాశాఖ కార్యాలయం నందు ధర్నాలు చేపట్టాల్సిన అవసరం ఏర్పడుతుందని హెచ్చరించారు.

## టీడీపీ గ్రామ కమిటీ సమావేశం



**గాండ్లపెంట - సూర్యా వాస్తవం :** మండలంలోని వేపరాల గ్రామంలో స్థానిక సచివాలయం నందు శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ ఆసిఫ్ లు హాజరయ్యారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి సమస్యను గ్రామ కమిటీ, బూత్ కమిటీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అందరూ గ్రామంలో ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొని రావాలని ఆయన కోరారు. అదేవిధంగా ఎంపీపీ మాట్లాడుతూ గత 18 నెలల కాలంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఇచ్చిన హామీ ప్రకారం కదిరి , రాయచోటి రోడ్డు సత్వరం పూర్తి చేశారని, హంద్రీనీవా కాలువ త్వరలోనే మన మండలంలో పనులు చేపడతామని ప్రతి చెరువుకు నీరు అందిస్తామని తెలియజేశారు. మండల ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఆసిఫ్ గ్రామంలో ఉన్న బూత్ కన్వీనర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారి, అందరూ కలిసికట్టుగా గ్రామంలోని సమస్యలను పరిష్కరించుకోవాలని, సమస్యలు పరిష్కారం కానివి ఏమైనా ఉంటే మండల కమిటీ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలియజేశారు. అదేవిధంగా ముఖ్యఅతిథిగా హాజరైన వారికి బూత్ కమిటీ సభ్యులు మరియు గ్రామ కమిటీ సభ్యులు దుశ్యాలవులతో సన్మానించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ గజ్జల శ్వేతారాణి , బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వెంకటేష్ నాయక్, బూత్ కన్వీనర్ నాగరాజు, గ్రామ అధ్యక్షులు గంగిశెట్టి, కో కన్వీనర్ వీరేంద్ర, ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, కోశాధికారి శ్రీరాములు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఆదిరెడ్డి, గజ్జల చంద్రశేఖర్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు గోపాల్ , రైతు సంఘం అధ్యక్షులు షాకీర్ , తెలుగుదేశం సీనియర్ నాయకుడు పవన్ , ఆసిఫ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శివారెడ్డి ,టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంటలో సావిత్రిబాయి పూలే 196వ జయంతి వేడుకలు.

**కనేకల్ -సూర్య వాస్తవం :** కనేకల్ మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ప్రముఖ సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే 196వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడవ తరగతి విద్యార్థిని జి. ఖుషి, నాలుగవ తరగతి విద్యార్థిని సి. కావేరి, ఐదవ తరగతి విద్యార్థిని కే. అంజలిలను సావిత్రిబాయి పూలే వేషధారణలో అలంకరించారు. వారి ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. జయరామరెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం, మహిళా విద్య అభివృద్ధికి ఆమె చేసిన విశిష్ట సేవలను వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు ఆమె ఆదర్శాలను అనుసరించి విద్యలో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యం. విష్ణుకుమార్, కే. కవిత, పి. గాయత్రి, టి. వంశీకృష్ణ, కే. అబ్దుల్ గౌస్, మొహమ్మద్దీన్‌తో పాటు విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## ప్రైవేట్ మెడికల్ స్టోర్‌లలో
# ప్రభుత్వ మందులు అమ్మితే కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**
**- ప్రైవేట్ మెడికల్ స్టోర్‌లో దొరికిన మెట్రోనిడాజోల్ ఇంజెక్షన్ మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి సరఫరా చేయబడలేదు**
**- జిల్లా డిసిహెచ్ఎస్ లక్ష్మీప్రసాద్**



**కడప/అన్నమయ్య బ్యూరో-సూర్య వాస్తవం:** ప్రైవేట్ మెడికల్ స్టోర్లలో ప్రభుత్వ మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ హెచ్చరించారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్‌లో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి మందులు అమ్ముతున్నారన్న వార్త ఈనెల ఒకటో తారీఖున ఒక పత్రికలో రాగా దీనిపై జిల్లా డీసీహెచ్ఎస్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డిసిహెచ్ఎస్ మాట్లాడుతూ ఈ వార్తపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మదనపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని ఫార్మసీ విభాగంలో విచారణ జరపగా ప్రైవేట్ మెడికల్ స్టోర్లో ప్రభుత్వముద్రతో దొరికిన మెట్రోనిడాజోల్ ఇంజక్షన్ మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి సరఫరా చేయబడ్డ ఇంజక్షన్ కాదని తేలిందన్నారు. గత నెల 31న మణివారన్ అనే వ్యక్తి జ్వరం కారణంగా మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చాడని చికిత్స కోసం పారాసెటమాల్ మందును వాడమని డాక్టర్ తెలపగా సదరు వ్యక్తి ప్రైవేటు మెడికల్ స్టోర్ లో పారాసెటమాల్ మందు కోసం వెళ్ళారని, ప్రైవేటు మెడికల్ స్టోర్లో పేరాసిటమాల్ బాక్సులో మెట్రో నీడజోల్ ఇంజక్షన్ కనబడడం జరిగిందన్నారు. మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో 185 మెట్రోనిడాజోల్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. UE420B034 బ్యాచ్ నంబర్ కలిగిన ఇంజెక్షన్ మెట్రోనిడాజోల్ మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్ షాపులో విక్రయించబడిన మెట్రోనిడాజోల్ ఇంజెక్షన్ బ్యాచ్ నంబర్ UE420B029 సిడిఎస్ తిరుపతి నుండి మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి సరఫరా చేయబడలేదని, ఆసుపత్రి సూపరింటెండెంట్.... సి డి ఎస్, తిరుపతి వారికి అక్టోబర్ 04, 2025 న లేఖ ద్వారా తెలపగా సదరు ఇంజక్షన్ బ్యాచ్ నెంబర్ UE420B034 ను సిడిఎస్ తిరుపతి వారు మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి సరఫరా చేయడం జరిగిందన్నారు. అపోలో మెడికల్ షాపులో ప్రభుత్వ సరఫరాకు చెందిన ఇంజెక్షన్ మెట్రోనిడాజోల్ బాటిల్ ఒక్కటే గుర్తించబడిందని డిసిహెచ్ఎస్ పేర్కొన్నారు. ఈ అంశంపై చేపట్టిన విచారణ దృష్ట్యా... సదరు ప్రైవేట్ మెడికల్ స్టోర్ లో అమ్మబడ్డ మెట్రో నిడజోల్ ఇంజక్షన్ బ్యాచ్ నెంబర్ UE420B029 మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చెందినది కాదని అన్నమయ్య జిల్లా డిసిహెచ్ఎస్ ధ్రువీకరించారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రైవేట్ మెడికల్ స్టోర్లలో ప్రభుత్వ మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎస్పీ భవనాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



**మదనపల్లె - సూర్యా వాస్తవం :** అన్నమయ్య జిల్లా మదనపల్లి కేంద్రంగా ఏర్పాటు అయిన నేపథ్యంలో ఇప్పటికే జిల్లా కలెక్టరేట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. కాగా జిల్లా ఎస్పీ కార్యాలయం ఏర్పాటు కోసం అనేకమార్లు పలు భవనాలను పరిశీలించిన అధికారులు ఆఖరికి మదనపల్లె ఆరోగ్యమాత స్కూల్ సమీపంలో ఉన్న రేస్ కాలేజ్ భవనాన్ని ఎంపిక చేశారు. ఈ మేరకు రెండు రోజులుగా ఎస్పీ కార్యాలయం రూపుదిద్దు కుంటోంది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి డీఎస్పీ మహేంద్ర తో కలిసి శనివారం ఎస్పీ కార్యాలయాన్ని పరిశీలించారు. ఎస్పీ కార్యాలయ ఆవరణలో ఉన్న అన్ని శాఖలకు ఏఏ భవనాలు అనుకూలంగా ఉంటాయో పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. ఇకనుంచి ఎస్పీ కార్యాలయం నుంచి అన్ని కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు. ఎస్పీ వెంట జిల్లా పోలీసు అధికారులు ఉన్నారు.

## మేనకూరు జెడ్పీ హైస్కూల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





**నాయుడుపేట- సూర్య వాస్తవం :** నాయుడుపేట మండలంలోని మేనకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే 195వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయినులు సుధాదేవి, విజయమ్మ, గాయత్రి, రేవతి, సుజనలను శాలువాలతో సత్కరించారు. అలాగే 8వ తరగతి విద్యార్థినులు శీతల్ ఆశ, స్వప్న సావిత్రిబాయి పూలే వేషధారణలో స్కిట్లు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కవిత మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే చేసిన త్యాగాల ఫలితంగానే నేటి మహిళలు విద్యతో పాటు అన్ని రంగాల్లో పురుషులతో సమాన హక్కులు పొందుతున్నారని తెలిపారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాజెర్ల ప్రసాద్, శరత్, పేర్నాటి రామకృష్ణ, సిద్ధయ్య, సుబ్బారావు, వేణు, మురళీధర్, శ్రీనివాసులు, సుబ్రమణ్యం, బోధనేతర సిబ్బంది సంతోషము, గజలక్ష్మి, పరంధామయ్య, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పుదూరులో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**నాయుడుపేట- సూర్య వాస్తవం :** నాయుడుపేట పట్టణంలోని శ్రీ వేమ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నాయుడుపేట మండలం పుదూరు గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పుదూరు పంచాయతీ పరిధిలోని కుప్పరగుంట గ్రామంలో నిర్వహిస్తున్న ఈ శిబిరంలో 50 మంది విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం జనవరి 2 నుంచి జనవరి 8 వరకు ఏడు రోజుల పాటు కొనసాగుతుందని కళాశాల కరస్పాండెంట్ తంబిరెడ్డి మనోహర్ రెడ్డి తెలిపారు. శిబిరం సందర్భంగా కుప్పరగుంట గ్రామంలోని పాఠశాలలు, పరిసర ప్రాంతాల శుభ్రత కార్యక్రమాలు, మొక్కల నాటకం, ప్రాథమిక వైద్య సేవలు, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శిబిరంలో రెండో రోజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. నరేంద్ర మార్గనిర్దేశంలో విద్యార్థులు గ్రామంలో క్లోరినేషన్ చేయడంతో పాటు పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్వల్పాహారాన్ని శ్రీ వేమ డిగ్రీ కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రంజిత్ రెడ్డి, అధ్యాపకులు సురేంద్ర, జితేంద్ర, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి శ్రీవాణి ప్రాణదాన ట్రస్టుకు శివం కాండెన్ కంపెనీ 10 లక్షల విరాళం



**కదిరి - సూర్య వాస్తవం :** కలియుగ శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి శ్రీవాణి ప్రాణదాన ట్రస్ట్ కు ఒడిస్సా కు చెందిన శివం కాండెవ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం పది లక్షల రూపాయల విరాళాన్ని ఇచ్చారు కంపెనీ ద్వారా ప్రతినిధి వై రాఘవేంద్ర డిడి రూపంలో టిటిడి అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరికి తన చాంబర్లో రాఘవేంద్ర అందజేశారు. గత ఏడాది ఏప్రిల్ నెలలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో టీటీడీకి కోటి రూపాయల విరాళం ఇచ్చినట్లు రాఘవేంద్ర తెలిపారు. 2014 సంవత్సరం నుంచి ఇప్పటివరకు టిటిడి కి సుమారు ఏడు కోట్ల వరకు విరాళాలను కంపెనీ తరపున ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ప్రపంచవ్యాప్తం నుంచి వచ్చే భక్తుల కోసం ఈ విరాళాలను ఇచ్చినట్లు చెప్పారు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ప్రతినిత్యం ఉండాలని ఆయన కొనియాడారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో

**గాండ్లపెంట - సూర్యా వాస్తవం :** మండలంలోని సోమయాజులపల్లి కురుమామిడి గ్రామాలలో ఎంపీడీవో రామకృష్ణ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎస్టి పనులకు సంబంధించి పట్టికలను క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రామ ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చెంగాలమ్మ చండీయాగంలో
# ఎంపీ-ఎమ్మెల్యేలు సమిష్టి దర్శనం

- ఎంపీ వేమిరెడ్డి దంపతులు, ఎమ్మెల్యే విజయశ్రీకి ఘన సన్మానం
- అన్నదానానికి రూ.6 లక్షలు
- అభివృద్ధి హామీలతో సూళ్లూరుపేట
- చెంగాలమ్మ ఆశీస్సులతో టీడీపీ అభివృద్ధి అడుగులు

**పెళ్లకూరు – సూర్య వాస్తవం:** సూళ్లూరుపేట పట్టణంలో స్థానిక గ్రామదేవత శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి ఆలయంలో వైభవంగా నిర్వహించిన చండీయాగంలో నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ సమిష్టిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ రాజకీయ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. చండీయాగం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, డాక్టర్ నెలవల విజయశ్రీలను ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు. జిల్లా, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం కావాలని అమ్మవారి చెంత ప్రార్థించారు.

**టీడీపీ నేతల ఘన సన్మానం**

చండీయాగం అనంతరం తెలుగుదేశం సూళ్లూరుపేట నియోజకవర్గం పార్టీ నాయకులు ఎంపీ వేమిరెడ్డి దంపతులను, ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీలను శాలువాలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

**అన్నదాన సేవకు ఆర్థిక బలం**

ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శ్రీ చెంగాలమ్మ ఆలయ అన్నదాన ట్రస్ట్‌కు ఆరు లక్షల రూపాయల చెక్కును ఆలయ ఈవోకు అందజేశారు. భక్తులకు అన్నదాన సేవలు మరింత విస్తరించాలనే లక్ష్యంతో ఈ విరాళం అందజేసినట్లు తెలిపారు.

**సూళ్లూరుపేట అభివృద్ధిపై హామీ**

అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ వినతి మేరకు సూళ్లూరుపేట నియోజకవర్గంలో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు, తాగునీటి వాటర్ ప్లాంట్ల స్థాపన, దివ్యాంగులకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాలకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. చెంగాలమ్మ ఆశీస్సులతో సూళ్లూరుపేట అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని తెలిపారు.

**టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం**

ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్‌తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. టీడీపీ నేతల సమిష్టి హాజరు సూళ్లూరుపేట రాజకీయాల్లో పార్టీ పట్టు మరింత బలపడుతోందన్న సంకేతంగా మారిందని స్థానిక వర్గాలు అభిప్రాయపడ్డాయి.

# మీ ఆస్తి మీ సొంతం..

- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు
- రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే కందికుంట






**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి కార్యక్రమానికి నాంది పలికారని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అభిప్రాయపడ్డారు ఎప్పటికైనా కొన్ని సంవత్సరాలుగా రైతులు సాగు చేసుకుంటున్న భూములకు హక్కు కల్పించే కార్యక్రమంలో భాగంగా మీ ఆస్తి మీకు సొంతం అంటూ ఎమ్మెల్యే రైతులకు భరోసా కల్పించారు శనివారం కదిరి రూరల్ మండలం కదిరి కుంట్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రైతులకు పాసుబుక్ లను అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో లాగా పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజకీయ నాయకుల ఫోటోలకు స్వస్తి పలికారని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి తన ఫోటోను పాస్ పుస్తకాలపై ముద్రించి, ప్రజల ఆస్తిని తన వ్యక్తిగత ఆస్తిలా భావించిన తీరు రైతులు, ప్రజలను తీవ్రంగా బాధించిందని.. అందుకే రైతులే తిరగబడ్డారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడే, అధికారంలోకి వచ్చిన వెంటనే రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తామని హామీ ఇచ్చారని ఆ హామీని కూటమి ప్రభుత్వం ఈరోజు నెరవేర్చిందన్నారు. రైతులకు రాజ ముద్ర తో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మురళీకృష్ణ ఎంపీడీవో పోలప్ప టిడిపి మండల కన్వీనర్ హరికృష్ణ,మాజీ ఎంపీపీ చక్రవర్ధన్ రెడ్డి, టిడిపి మహిళా నాయకురాలు పర్వీన్ భాను హేమలత తదితరులు పాల్గొన్నారు. అనంతరం కుంట్లపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని వచ్చిన అర్జీలను స్వీకరించి గ్రీవెన్స్ లో వచ్చిన ప్రతి సమస్యలను అర్జీ రూపంలో తీసుకొని సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా కదిరి పట్టణం ఎం ఎస్ లాడ్జ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన రైతు అంగడి ని రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు.కదిరి రూరల్ మండలం బ్రాహ్మణ పల్లి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ నరసయ్య, డాక్టర్ నాగేంద్ర నాయక్ ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. తనకల్లు మండలంలో వెలుగు ఆధ్వర్యంలో శ్రీ చౌడేశ్వరి రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ హార్టికల్చర్ డిపార్ట్మెంట్ వారి ఎం ఐ డి హెచ్ మరియు ఆర్కే వి వై నిధులతో నిర్మించిన కలెక్షన్ సెంటర్, సోలార్ కోల్డ్ రూమ్ ను ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు, మండల నాయకులు, పాల్గొన్నారు.

## తేనేటి విందులో పాల్గొన్న యనుముల మదన్ మోహన్



**లక్కిరెడ్డిపల్లి– సూర్య వాస్తవం :** మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి ఆహ్వానం మేరకు చౌటపల్లి లోని వారి స్వగృహంలో లక్కిరెడ్డిపల్లి మండల తెదేపా అధ్యక్షుడు యనుమల మాదనమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీగా బాణసంచా పేలుస్తూ గజమాలలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఇరువురు వారి స్వగృహంలో మండలంలోని పలు ప్రజా సమస్యలపై చర్చించి, రానున్న రోజుల్లో లక్కిరెడ్డిపల్లి మండలాన్ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు ఆయన సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి సహకారంతో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల కన్వీనర్ శంకరపు జయరాం, సిద్ధక వెంకట్రాంరెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ దేవానంద రెడ్డి,చెల్లు శ్రీనివాస్ యాదవ్, సుదీర్,రమ్య రాయల్, సహదేవ, కావలి ఆంజనేయులు, ధర్మరాజు,గురుస్వామి సోడి వెంకటేశ్వర యాదవ్, గంగయ్య, వివేకానంద రెడ్డి, ధర్మారెడ్డి, కొలిమి పకీరయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తక్షణమే ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పోలీసులుకి బహిరంగ క్షమాపణ చొప్పాలి

- భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఎదుట పోలీసుల మీద దౌర్జన్యం
- ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మనిషిని అంటూ బెదిరింపు
- ప్రజా ప్రతినిధులకి రక్షణగా వచ్చిన పోలీసులు మీద కుట్రలు
- ఎమ్మెల్సీ వర్గీయులు పోలీసుల మీద దుర్భాషలాడడం బాధాకరం
- జడ్పీ సమావేశం బయటజగడంవిలువలు మరచి ప్రవర్తించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి
- కూటమి ప్రభుత్వంలో పోలీసులకి కూడా రక్షణ కరువు
- వైఎస్ఆర్సిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్ర రెడ్డి



**పులివెందుల – సూర్య వాస్తవం**

అనంతపురం జడ్పీ సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమయంలో జడ్పీలో ప్రజా ప్రతినిధులు ఉన్నారని వారికి రక్షణగా వచ్చినటువంటి పోలీసుల మీద దౌర్జన్యంగా వ్యవహరించినటువంటి టిడిపి నాయకుల మీద కేసులు నమోదు చేయాలని రాష్ట్రంలో పోలీసులకే గౌరవం మరియు రక్షణ లేని వ్యవస్థ నడుస్తున్నదని వైఎస్ఆర్సిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్ర రెడ్డి పేర్కొన్నారు ఆయన మాట్లాడుతూ పట్ట పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఎదుట ఆయన వర్గీయులు దుర్భాషలాడితే ఆయన వారికి వత్తాసు పలుకుతూ పోలీసులని ఆగండి అంటూ మాట్లాడటం ఏమిటని పోలీసుల మీద రౌడీయిజంగా మాట్లాడడం దేనికి సంకేతమని పట్టభద్రుల పట్ల చట్టసభల్లో ఉంటూ క్రమశిక్షణగా ఉండాల్సినటువంటి ఎమ్మెల్సీ ఇలాంటి వారికి అండగా ఉండడం రౌడీల మరియు బ్లాక్ మెయిల్ ఎమ్మెల్సీగా బయట భూమిరెడ్డి పేరు పొందుతున్నారని వైఎస్ఆర్సిపి పంచాయత్ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రరెడ్డి తెలియజేసారు కూటమి ప్రభుత్వం తీరుని మార్చుకోని పోలీస్ల మీద దౌర్జన్యంగా దుర్భాషలాడిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలనీ అలాగే పోలీసులకి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి బహిరంగ క్షమాపణ చొప్పాలని హెచ్చరించారు.

## గంజాయి బ్యాచ్‌కు పోలీసుల స్పెషల్ ట్రీట్మెంట్

- నలుగురు యువకులను అరెస్టు చేసి రోడ్డుపై ఊరేగించిన పోలీసులు



**అనంతపురం క్రైమ్– సూర్య వాస్తవం:** గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులను అనంతపురం పోలీసులు స్పెషల్ ట్రీట్మెంట్ ఇచ్చారు. వారిని అరెస్ట్ చేసి రోడ్డుపై ఊరేగించారు. అనంతపురం పట్టణంలోని స్థానిక అశోక్ నగర్ సమీపంలో పోలీసులు సోదాలు నిర్వహించారు. గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులను గుర్తించారు. నిందితుల వద్ద కేజీ గంజాయిని పట్టుకున్నారు.నిందితులు అనంతపురం శివారు ప్రాంతాల్లో ఇమ్రాన్, సాయి ప్రసాద్, జంబ, శివ కొంతకాలంగా గంజాయి దందా నిర్వహిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో గంజాయి కొనుగోలు చేసి అనంతపురం పట్టణంలో యువకులకు అమ్ముతున్నారు. సమాచారం అందుకున్న అనంతపురం వన్ టౌన్ పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో ప్రవేశ పెట్టారు. దీంతో వారికి కోర్టు రిమాండ్ విధించింది. అయితే అనంతపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి కోర్టు వరకూ నిందితులను రోడ్డుపై కాలినడక నడిపించుకుంటూ తీసుకెళ్లారు. గంజాయి విక్రమం, వినియోగం నేరమని, తప్పుడు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## మద్దిరేవులలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం :** లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామ సచివాలయం పరిధిలోనీ ఈడిగపల్లి, రెడ్డివారిపల్లి,ఎగువ హరిజనవాడ, సోమలవాండ్లపల్లి, నెహ్రూనగర్, మార్లవాండ్లపల్లి జిఎంఆర్ కాలనీలలో శనివారం గ్రామ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ, సెక్రటరీ రజనీష్ రెడ్డి పర్యవేక్షణలో మండల అధికారులైన ఎంపీడీవో రెడ్డయ్య, ఈఓపిఆర్డి ఉషారాణి ఆదేశం మేరకు ప్రత్యేక పారిశుధ్యం పనులు చేపట్టినట్లు సెక్రెటరీ తెలిపారు.ముందస్తు సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో చెత్తకుప్పలు, దిబ్బలు,మంచినీటి తొట్ల వద్ద చేత బావులు బోరింగుల వద్ద ప్రాథమిక పాఠశాలల ఆవరణంలో ప్రభుత్వ వైద్యశాఖ సబ్ సెంటరు నందు, రోడ్లకు ఇరువైపులా పారిశుద్ధ్య పనులను జెసిబి తో శుభ్రం చేయించడం,చెత్త సేకరణ, రోడ్లకు ఇరువైపుల ఎరువుల దిబ్బలు,పొడి చెత్త సేకరించి ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ వద్దకు తరలించడము పొడి చెత్త తడి చెత్త వేరు చేసే పనులను గ్రీన్ అంబాసిడర్లు తో చేయించము జరిగిందని సెక్రెటరీ రజనీష్ రెడ్డి తెలిపారు.మురికి నీటి కాలువలలో దోమల నివారణ కోసం రోడ్లకు ఇరువైపులా బ్లీచింగ్ పౌడర్ ను చల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తలారి పెద్దయ్య



**అనంతపురం – సూర్య వాస్తవం :** ఏపీ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఈసీ మెంబర్, అనంతపురం 14 వ బెటాలియన్ ప్రెసిడెంట్ తలారి పెద్దయ్య ఏపీ జెఎసి అమరావతి చైర్మన్ అనంతపురం జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ప్రెసిడెంట్ దివాకర్ బాబుతో కలిసి అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ లను మర్యా దపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 14 వ బెటాలియన్ కానిస్టేబుల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



- డి.సి.హెచ్.ఎస్ అధికారినని తానేనంటూ క్రింది స్థాయి అధికారి వ్యవహారం...?
- 30 లక్షల సొమ్ము రికవరీ చేస్తారా ?
- నిర్ణయాలు, బదిలీలు, డిప్యూటేషన్లు పని సర్దుబాటు ఆదేశాలు,
- కారుణ్య నియామకాలపై ఆరోపణలు
- చర్యలపై డి సి హెచ్ ఎస్ మౌనం... !




# నేనే బాస్...!

**అనంతపురం– సూర్య వస్తవం :** అనంతపురం జిల్లాలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి కార్యాలయ పరిధిలో పరిపాలనా వ్యవహారాలపై తీవ్ర గందరగోళం నెలకొన్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. డీసీ హెచ్ ఎస్ అధికారి మొబైల్ నంబర్‌ను ఉపయోగిస్తూ, అదే కార్యాలయం కింద పనిచేస్తున్న ఒక క్రింది స్థాయి అధికారి తనను "నేనే డీసీహెచ్ ఎస్" అని చెప్పుకొని వ్యవహరిస్తున్నాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదుల ప్రకారం, సంబంధిత వ్యక్తి డి సి హెచ్ ఎస్ అధికారి తరఫున మాట్లాడుతున్నట్టు చెప్పుకుంటూ కార్యాలయ నిర్ణయాలు, బదిలీలు, డిప్యూటేషన్లు మరియు కారుణ్య నియామకాల ఆరోపణలు వంటి కీలక అంశాల్లో సిబ్బందికి సంబంధిత వ్యక్తులకు సమాధానాలు ఇస్తున్నాడని సమాచారం. ఈ విధంగా ఉన్నతా ధికారుల స్థానంలో తానే మాట్లాడటం వల్ల అధికార దుర్వినియోగం జరుగుతోంది అని అనుమానాలు తలెత్తుతున్నాయని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ వ్యవహారంపై ప్రశ్నించిన వారికి, "డిసి హెచ్ ఎస్ గారే నాతో అలా మాట్లాడమని చెప్పారు" అంటూ ఉన్నతాధికారుల పేర్లను వినియోగిస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ఇటీవల ఈ శాఖ లో కలకలం రేగిన తప్పుడు రోస్టర్ పాయింట్లు తో 22 మంది అక్రమ నియామకాలు మరియు కారుణ్య నియామకాలు తో విధులు నిర్వహిస్తున్న మినిస్టీరియల్ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది లో నకిలీ సర్టిఫికేట్ తో ఉద్యోగాలు మరియు సర్వీసు లో అవకతవకలు ఉన్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కారుణ్య నియామకాలు లో జాయిన్ అయిన వారి సర్వీసు లో ఇంక్రిమెంట్లు , పే




ఫిక్సేషన్, లో అవకతవకలు వలన ప్రభుత్వానికి ముప్పై లక్షలు రికవరీ రావలసిన అవసరం ఉంది. వీరిలో కొందరు నకిలీ సోషియో ఎకనామిక్ ధృవీకరణ పత్రాలు ఇచ్చి ఉద్యోగం పొందినట్లు కూడా ఆరోపణలు ఫిర్యాదులు ఉన్నాయి. ఈ క్రమంలో జిల్లా డి సి హెచ్ ఎస్ అధికారి మాత్రం చర్యలు తీసుకోకుండా నాకు తెలియదని నేను కొత్తగా వచ్చాను అని చెప్పు కొస్తూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనల వల్ల శాఖ ప్రతిష్టకు భంగం కలగడమే కాకుండా, ప్రజల నమ్మకం కూడా దెబ్బతింటోందని పలువురు అభిప్రాయ పడు తున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై ఉన్నతస్థాయి విచారణ జరిపి, నిజానిజాలు తేల్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉద్యోగ సంఘాలు మరియు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు....

పూర్తి ఆధారాలతో మరో కథనంతో సూర్యవాస్తవం పాఠకుల ముందుకు తీసుకొస్తుంది౬

# కనేకల్‌లో భక్తిశ్రద్ధలతో మహాపడిపూజ మహోత్సవం

- శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘన వేడుకలు



**కనేకల్లు – సూర్య వాస్తవం:** కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మహాపడిపూజ మహోత్సవం భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాపా ప్రకాష్–అభిలాష్ కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ గురుస్వాముల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించగా, ప్రత్యేక పుష్పాలంకరణ భక్తులను ఆకర్షించింది. ఆలయంలోని 18 పవిత్ర మెట్లను ప్రత్యేకంగా అలంకరించి, ఒక్కో మెట్టుకు పడి పాటతో దీపాలు వెలిగిస్తూ మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి వారికి నెయ్యి అభిషేకం, పంచామృత అభిషేకం, మంత్రపుష్పం, మహామంగళ హారతి వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ గురుస్వాములు తిమ్మప్ప, చిక్కన్న, నాగప్ప, ప్రకాష్‌లను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. అలాగే ఆలయ కమిటీ అధ్యక్షులు నాగభూషణం, సుబ్రహ్మణ్యం, శేఖర్ రెడ్డి, సుధాకర్, శివయ్యలను ఘనంగా సత్కరించారు. అనంతరం రాపా అభిషేక్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదం, శక్తి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెూటల్ శివ సాయి, శరణ్, ఏకాంబర ప్రసాద్, శాంత వీరులతో పాటు వందలాది మంది అయ్యప్ప భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సూర్య 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి



**పెళ్లకూరు – సూర్య వాస్తవం :** పత్రికా రంగంలో అక్షర సత్యాలను ఆధారంగా చేసుకొని విశ్లేషణాత్మక, పరిశోధనాత్మక కథనాలతో పాఠకలోకానికి నాణ్యమైన వార్తలను అందిస్తూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న దినపత్రిక సూర్య 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. పెళ్లకూరులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించడంలో సూర్య దినపత్రిక కీలక పాత్ర పోషిస్తున్నదని అన్నారు. పత్రిక దినదినాభివృద్ధి చెందుతూ ప్రజాదరణ పొందడం అభినందనీయమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఎల్లుమెహన్, వైస్ ఎంపీపీ ఇలక సుధారాణి, పునబాక ఎంపీటీసీ సభ్యులు కన్నలి కుమార్ స్వామితో పాటు నాయకులు అశోక్, అర్ధమాల చెంచురామయ్య, సౌటూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోడ్డు శివాలయం పునర్నిర్మాణానికి భారీగా విరాళాలు

- ఒక రోజే 26లక్షలు ఎమ్మెల్యే దగ్గుపాటి ద్వారా అందజేసిన దాతలు
- అడిగిన వెంటనే ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం నిధులు ఇచ్చింది
- దాతలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి




**అనంతపురం – సూర్య వాస్తవం :** అనంతపురం నగరంలోని మొదటి రోడ్ లో ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండరామస్వామి ఆలయ పునర్నిర్మాణానికి పెద్ద ఎత్తున విరాళాలు వస్తున్నాయి. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా పలువురు దాతలు విరాళాలు అంద జేశారు. శివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఆలయ ఛైర్మెన్ నరేంద్ర చౌదరి 10 లక్షలు, లక్ష్మీరెడ్డి శ్రీనివాస్ చౌదరిలు 6లక్షలు, మాధవీలత 2లక్షలు, శివరాం ప్రసాద్ 2లక్షలు, చిరంజీవి రెడ్డి, చరిత, మల్కారి రామచంద్రారావు కుమారులు రూ.10,1116, బల్లా పల్లవి, ఆదిశేషయ్య రూ.10116, చంద్రమౌళి ఒక లక్ష రూపాయలతో పాటు మరికొందరు దాతలు విరాళాలు అందజేశారు. దీంతో విరాళ మొత్తం 2677905 రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ శివా లయం పునర్ని ర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. 102 ఏళ్ల చరిత్ర ఉన్న శివాలయం పునర్నిర్మాణం కోసం 8 నెలల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు వెళ్లామన్నారు. ఆయన వెంటనే స్పందించి దేవాదాయ శాఖకు సంప్రదించాలని సూచించారన్నారు. అక్కడ మంత్రి ఆనం నారా రామనారాయణరెడ్డి ఆలయ చరిత్ర తెలుసుకొని 80 శాతం నిధులు మంజూరు చేశారన్నారు. మిగిలిన 20 శాతం నిధులకు దాతలు సహకరించాల్సి ఉందన్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున విరాళాలు వస్తున్నాయని నగరంలో భక్తులు తమ శక్తి కొద్దీ విరాళాలు ఇవ్వాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. నగరంలో పురాతన ఆలయాల పునర్నిర్మాణం చేపట్టే విధంగా భవిష్యత్తులో పనిచేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు కూడా విరాళాల కోసం బాగా పనిచేస్తున్నారన్నారు. వచ్చే మాఘ మాసానికి పనులు ప్రారంభిస్తామని దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.




# మట్కాబీటర్లను అరెస్ట్ చేసిన పోలీసులు



**గుత్తి – సూర్య వాస్తవం:** గుత్తి పట్టణం ఎస్సై గుత్తి యుపిఎస్ సిబ్బంది కలిసి టౌన్ లోని అమృత టాకీస్ వెనకాల ఉన్నటువంటి ఎస్సీ కాలనీ లో మట్కా నిర్వహిస్తున్నటు వంటి ఈ కింది వ్యక్తులని 1.మాతంగి రంగ మ్మ వయస్సు 55 సంవత్సరా లు,భర్త పేరు లేట్ మాతంగి ఎల్లప్ప అమృత్ టాకీస్ వెనకవైపు ఎస్ సి కాలనీ గుత్తి టౌన్,2.నల్ల నాగరాజు, వయస్సు 45 సంవత్స రాలు,తండ్రి పేరు లేట్ వెంకటప్ప హెూరబ్ చర్చి ఏరియా గుత్తి ఆర్ఎస 3.వడ్డే రాజు వయస్సు 25 సంవత్సరాలు తండ్రి పేరు శ్రీనివాసులు,సిపిఐ కాలనీ,గుత్తి టౌన్ 4.కాసా శ్రీనివాసరెడ్డి వయస్సు 62 సంవత్సరాలు సన్ఆఫ్ కాస రామిరె డ్డి చింతలంపల్లి గుంతకల్ మండలం 5.షాను బాషా, వయస్సు62 సంవ త్సరాలు,తండ్రి పేరు లేట్ అబ్దుల్లా, గుడిపాడు గడ్డ,నంద్యాల టౌన్ 6 త పిల మధు,వయస్సు:25 సంవత్సరా లు,ఎస్/ఓ నారాయణ విరుపాపురం గ్రామము పెద్దవడుగూరు మండలం పట్టుకొని వారి వద్దనుండి40,200 డబ్బులని సీజ్ చేసి కేసు నమోదు చే యడం జరిగినది.

# అనుమానిత వ్యక్తుల ఇళ్లల్లో తనిఖీలు చేపట్టిన పోలీసులు..

**గుత్తి – సూర్య వాస్తవం:** గుత్తి టౌన్ లోని సిపిఐ కాలనీలో అనంతపూర్ జిల్లా ఎస్పీ జగదీశ్ ఆదేశాల మేరకు గుంతకల్ డిఎస్పి శ్రీనివాసులు ఉత్తర్వులు మేరకు కార్డెన్ అండ్ సెర్చ్ ను గుత్తి టౌన్ లోని సిపిఐ కాలనీలో ఎస్ఐ సురేష్ మరియు మా సిబ్బందితో నిర్వహిం చడం జరిగింది.అనుమానిత వ్యక్తుల ఇళ్లను తనిఖీ చేసి చట్ట వ్యతిరేక చ ర్యలకు తావు ఇవ్వకుండా సూచన లు ఇవ్వడం జరిగింది.అదేవిధంగా బెల్ట్ షాపులు మరియు గుట్కా,మ ట్కా నిర్వహిస్తారన్నటువంటి అను మానితులైన ఇండ్లను కూడా తనిఖీ చేయించడం జరిగింది.అదేవిధంగా మా స్టేషన్ కేటాయించినటువంటి డ్రో న్ సహాయంతో చుట్టుపక్కల ఉన్న టువంటి పరిసరాలన్నిటిని పరిశీలించడం జరిగినది.



# అప్పు ఇచ్చిన వ్యక్తిపై హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్ట్...

- 14 రోజుల రిమాండ్



**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం:** తీసుకున్న అప్పు తిరిగి చెల్లించకపోగా అప్పు ఇచ్చిన వ్యక్తిపై హత్యాయత్నం చేసిన ఘటనలో నిందితుడు పవన్ కుమార్ ను అరెస్టు చేశామని నాల్గవ పట్టణ సి.ఐ జగదీష్ తెలిపారు. అనంతపురం నగరానికి చెందిన సంగ్ కళ్యాణ్ చక్రవర్తితో సుమారు రెండున్నర సంవత్సరాల క్రితం పవన్ కుమార్ కు పరిచయం ఏర్పడింది. ఈ చనువుతో కళ్యాణ్ చక్రవర్తి దగ్గర రూ. 2 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. అప్పు విషయంగా పలు మార్లు అడిగినప్పటికీ డబ్బు ఇవ్వకపోగా... సంగ్ కళ్యాణ చక్రవర్తిని హతమారిస్తే అప్పు లేకుండా పోతుందని హత్యకు పథకం పన్నుకున్నాడు. కళ్యాణ చక్రవర్తిని చంపాలని నిర్ణయించాడు. గత సంవత్సరం డిసెంబర్ 27న కళ్యాణ్ చక్రవర్తి మరియు అతని స్నేహితుడు రాజారెడ్డి ఇద్దరిని అయ్యప్ప స్వామి గుడి, అనంతపురం టౌన్ 80 ఫీట్ రోడ్ వద్దకి పిలిచాడు. అక్కడ పవన్ కుమార్ స్టిక్కర్ కట్టర్ బ్లేడ్‌ను ఉపయోగించి కళ్యాణ్ చక్రవర్తి గొంతును కోసాడు. రాజారెడ్డిని కూడా బెదిరించి, "నువ్వు అడ్డు వస్తే నిన్ను కూడా ఇదే విధంగా చేస్తాను" అని తెలిపారు. కళ్యాణ్ చక్రవర్తి ఈ ఘటనను అనంతపురం ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్లో వివరించారు. తక్షణమే ఇన్స్పెక్టర్ జగదీష్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ నేతృత్వంలోని పోలీసులు కేసును సీరియస్‌గా తీసుకున్నారు. వారి సిబ్బంది సహాయంతో, నిందితుడు తన ఇంటి వద్ద అరెస్ట్ చేశారు. అతని నుండి కేసులో ఉపయోగించిన కట్టర్ బ్లేడ్ మరియు మోటార్ సైకిల్ స్వాధీనం చేశారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలను నెరవేరుద్దాం

**- మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట ఇవ్వాలని డిమాండ్**

**- వై.నాగేశ్వరరావు యాదవ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,డీసీఎంఎస్ చైర్మన్**



**కర్నూల్– సూర్య వాస్తవం:** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం బిర్లా గేటులో గల సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరరావు యాదవ్. జాతీయ కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణాజి రావు. ప్రచార కార్యదర్శి రాంబాబు. జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి రామకృష్ణ. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.జి. వెంకటేష్ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బెస్త శ్రీనివాసులు. బేతం కృష్ణుడు జిల్లా చైర్మన్ శ్రీనివాసులు. రాష్ట్ర డైరెక్టర్లు ఎల్వి ప్రసాద్. గిడ్డయ్య. సత్రం రామకృష్ణ. సూగురు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ సంఘం మహిళ నేతలు అయిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసి కృష్ణమ్మ గారిని బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూనా. శకుంతల. భారతి.నారాయణమ్మ మహిళా నాయకురాలను .ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ:-బీసీలు విద్యా, రాజకీయ, సామాజిక, ఆర్థిక పరంగా మిగతా వర్గాల వారితో తీసిపోకుండా జీవించాలనేదే సావిత్రి బాయి పూలె గారి ఆశయం.

**బీసీల చిరకాల డిమాండ్స్:**

1.చట్టసభల్లో 50% శాతం రిజర్వేషన్లు కల్పించాలి.
2.మహిళా బిల్లు నందు బిసి మహిళలకు సబ్ క్వాటా ఇవ్వాలి. 3.కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక



మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయించాలి. 4.బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ల నందు రిజర్వేషన్లు కల్పించాలి.

అనే విషయాలపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పోరాటాలు చేస్తున్నాము. ఆ పోరాటలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం బీసీలను విస్మరించకూడదని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. గత ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 24శాతం మాత్రమే బీసీ లకు రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. కానీ ఇప్పటి ప్రభుత్వంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు 34శాతం శాతంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలుపు కుంటూ ఆ మాటకు కట్టుబడి ఉండవలసిందిగా ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుని విన్నవించు కుంటున్నాము. అలాగే లోకేష్ బాబు పాదయాత్రలో బీసీలకు రక్షణ చట్టం తీసుకువస్తానని తెలిపారు కావున బీసీలకు రక్షణ చట్టం తీసుకు రావాల్సిందిగా ఈ సందర్భంగా విన్నవించుకుంటున్నామని అన్నారు.

## పారామెడికల్ జి ఎన్ ఎమ్ కోర్సుకు ఇంటర్వ్యూ నిర్వాహణ....

**- డి ఎం అండ్ హెచ్ ఓ.డాక్టర్ ఈ బి దేవి**



**అనంతపురం - సూర్య వాస్తవం :** వైద్య , ఆరోగ్య శాఖ ద్వారా జిల్లాలో ఉండ బడే టువంటి 17 పారామెడికల్ కళాశాల నందు 2025 -26 అకాడమిక్ ఇయర్‌కు సంబంధించి జి ఎన్ ఎం కోర్సుకు అడ్మిషన్స్ కొరకు గతంలోనే నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. ఇందుకు సంబంధించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 761మంది విద్యార్థి నీలు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఇందులో కన్వీనర్ కోటా కింద ఉన్న 594 సీట్లను మెరిట్ కం రిజర్వేషన్స్ ప్రాతి పదికన ఈనెల జనవరి 6,7 తేదీలలో ఉదయం 10.30 గం నుండి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సమావేశ భవనం నందు కౌన్సిలింగ్ నిర్వహించి భర్తీ చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.ఈ. బి.దేవి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఇదివరకే జిఎన్ఎమ్ కోర్సు కొరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థినిలు కౌన్సిలింగ్ కు హాజరు కావలసిందిగా కోరడమైనది.

## సావిత్రిబాయి పూలే నేటి తరానికి ఆదర్శ మహిళ

**- అవకాశం ఇస్తే అవనిని ఏలగలదు మహిళలి**

**- విద్య జ్ఞానంతో నవశకాన్ని సృష్టించగలదులి**




**పులివెందుల -సూర్య వాస్తవం :**ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘసంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, నిమ్నవర్గాల అభ్యున్నతికి మహిళ అని వివరించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.బాల నారాయణ మాట్లాడుతూ మహిళల సకల హక్కుల కోసం పోరాడటం తమ సామాజిక బాధ్యత అని పోరాడి నిరూపించిన మహిళ అనితెలియజేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే కుల మతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని తెలియజేశారు,బాలికల పాఠశాలను ప్రారంభించి ప్రాణాల్ని సైతం పణంగా పెట్టిన వ్యక్తి అని వర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎన్ శ్రీనివాసులు రెడ్డి డాక్టర్ కె.విజయలక్ష్మి,రాధిక,లిఖిత,హేమావతి, వెంకటసుబ్బయ్య, సువర్ణ, ప్రశాంతి, ఇతర అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు, విద్యార్థులు

# హెల్మెట్, సీట్ బెల్ట్, తప్పనిసరి వాడాలి...

**- మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు..**

**- ఆర్టీవో విశ్వనాథరెడ్డి**

**రాయదుర్గం - సూర్య వాస్తవం:** ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, వాహనదారులకు రాయదుర్గం మోటార్ వాహన తనిఖీ అధికారి విశ్వనాథ్ రెడ్డి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అవగాహన సదస్సులో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి దాదాపుగా 300 విద్యార్థులపైగా అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీవో విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ.... ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ నడిపే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించి




ప్రయాణం చేయాలని వాహనదారులకు ఆర్టీవో విశ్వనాథ్ రెడ్డి సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు చేపడతామని విశ్వనాథ రెడ్డి పేర్కొన్నారు. మత్తు పదార్థం వాడటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నాయని, ఆటో డ్రైవర్లు ప్రయాణించేటప్పుడు మహిళలను తీసుకెళ్ళేటప్పుడు పలు జాగ్రత్తలు పాటించి తీసుకెళ్లాలన్నారు. ఓవర్ డ్రింక్ చేసి ట్రాక్టర్ల డ్రైవర్లు లారీ డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులకు ఆర్టీవో విశ్వనాథరెడ్డి విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు రోడ్లపై వాహనాలు ఏ విధంగా ప్రయాణి ంచాలని, ప్రమాదాలు ఎలా జరుగుతాయని, ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు పాటిం చాలని విద్యార్థులకు ఆర్టీవో విశ్వనాథరెడ్డి పలు భద్రత విషయాలు చూసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, కేటీఎస్ కళాశాల లెక్చరర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## అక్షర విప్లవానికి ఆది గురువు..సావిత్రిబాయి..

**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** అక్షర విప్లవానికి ఆది గురువు సావిత్రిబాయి పూలే అని లక్కిరెడ్డిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వరాల రమేష్ పేర్కొన్నారు. శనివారం దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, దేశంలో పాఠశాలలు నిర్మించి విద్యను అందించిన చదువుల తల్లి సంఘ సంస్కర్త అయిన సావిత్రి బాయ్ పూలే 195వ జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ 180ఏండ్ల క్రితం విద్యవిప్లవ క్రాంతి "సావిత్రిబాయి పూలే" వేసిన విద్య పునాదులే నేటి స్త్రీ స్వేచ్ఛకి ప్రధాన కారణం అన్నారు. కులమతాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన నిమ్నజాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అర్ధాంగి సావిత్రిబాయి పూలే అని తెలియజేశారు. మహిళల సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి పూలే అని, భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకునేందుకు ఆమె పాఠశాలలు ప్రారంభించి తన భర్తతో కలిసి సత్యశోధక సమాజాన్ని స్థాపించి బాల్య వివాహాలు,మూఢనమ్మకాలను నిర్మూలన రూపుమాపటం, వితంతు పునర్వివాహం కోసం శ్రమించారని పెర్కొన్నారు. ఆమహనీయురాలి జయంతి సందర్భంగా స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## కూటమి ప్రభుత్వంతోనే

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- లక్కిరెడ్డిపల్లి మండల తెదేపా అధ్యక్షుడు యనమల మదన్ మోహన్**



**లక్కిరెడ్డిపల్లి -సూర్య వాస్తవం :**

కూటమి ప్రభుత్వంలోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం జరుగుతుందని లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదనమోహన్ తెలిపారు. శనివారం లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలో జరిగినటువంటి గ్రామసభలో రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మండల తహసీల్దార్ క్రాంతి కుమార్ తో కలిసి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంలో శాశ్వత భూ సమస్యలకు పరిష్కారం జరుగుతుందని గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలకు తావలేకుండా కూటమి ప్రభుత్వంలో అత్యాధునిక సాంకేతికత ఉపయోగించి భూ వివాదాలకు పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా రెవెన్యూ సిబ్బంది పనిచేస్తుందని రీ సర్వే పూర్తయిన ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చేస్తున్నారని నూతన పట్టాదారు పాసు పుస్తకాలలో ఏవైనా తప్పిదాలు ఉంటే వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్,రెవెన్యూ సిబ్బంది క్లస్టర్ కన్వీనర్ శంకారపు జయరాం,మండల ఉపాధ్యక్షులు చెల్లు శ్రీనివాస్ యాదవ్,మద్దిరేవుల సింగిల్ విండో అధ్యక్షుడు దేవేంద్ర రెడ్డి,గురుస్వామి వెంకటేశ్వర్లు యాదవ్, పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి రమ్య రాయల్, సిద్దక వెంకట్రామిరెడ్డి, సుధీర్ కుమార్, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్,ఐటీడీపీ అధ్యక్షుడు రౌతు శివశంకర్, జనార్ధన,తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య,మోడల్ స్కూల్ చైర్మన్ విశ్వనాథ,కావలి ఆంజనేయులు, తెలుగు యువత ధర్మారెడ్డి,ఆదిమూలం గంగయ్య, మురికినాటి వెంకటరమణ, మర్రిపాటి వెంకటేష్, కోనేటి శ్రీను, తుమ్మల హరి, భాస్కర్, సుబ్బరామయ్య, కిరణ్, సహదేవ, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్, శ్రీధర్, రెడ్డి శేఖర్, ప్రసాద్,వివేకానంద రెడ్డి, చలపతి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ రఘు, నాగమల్లయ్య నాయుడు,వేణు, టిడిపి నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )